నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
1 మార్చి 2024
పేజీలు 6
ప్రకాశం
బాపట్ల






# రాజకీయ అలజడి






సూర్యప్రతినిధి, ఒంగోలు

తెలుగుదేశం పార్టీలో కలకలం రేగింది.. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధిష్టానం నిర్ణయాలు క్యాడర్‌ను బెంబేలెత్తిస్తున్నాయి. మూడు దశాబ్దాలుగా రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న వారిని పార్టీలోకి ఆహ్వానించడం పెను దుమారాన్ని రేపుతోంది. ఇప్పటికే ఆశావహుల వర్గాలతో అంతర్మథనంలో ఉన్న తెలుగు తమ్ముళ్లు ఏ దరిన చేరుతామో అనే ఆందోళన నడుమ కందుకూరు తెలుగుదేశం పార్టీకి చెమటలు పడుతున్నాయి. అదే విధంగా వైపాకా ఇన్‌చార్జ్‌గా వచ్చిన బుర్రాకు మహీధర్ రెడ్డి ఆశీస్సులు లభించే పరిస్థితులు కనిపించడం లేదు. తాను పోటీలో ఉంటానని మహీధర్‌రెడ్డి అనడం.. బుర్రా రాకతో వైకాపా క్యాడర్ మహీధర్‌రెడ్డికి దూరమవుతుండగా మహీధర్‌రెడ్డి వస్తే తాము దూరం అనే సంకేతాలు టిడిపిలో కనిపిస్తున్నాయి.

కందుకూరులో రాజకీయాల్లో రెండు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం లేదు. గత ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోతుల రామారావు పోటీ చేసినా ఓటమి చవిచూసి వెనుదిరిగారు. అనంతరం పార్టీని, పార్టీ కార్యకర్తలను నాయకులుగా చెప్పుకునే వారు కరువైన పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ క్యాడర్‌కు అండగా ఉండేందుకు ఇంటూరి రాజేష్ ముందుకు వచ్చి క్యాడర్‌ను సమాయత్తం చేశారు. ప్రతి మండలంలో పర్యటించి టిడిపి నాయకులు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అయితే ఆ సమయంలో పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటులో సీనియర్లు చేసిన తప్పిదాల వలన రాజేష్ ఉన్నత అవకాశాలను కోల్పోయారు.

కొన్ని రోజుల తరువాత ఇంటూరి నాగేశ్వరరావు టిడిపి ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించి పార్టీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో తెలుగుదేశంపార్టీ అధిష్టానం నిర్ణయించిన ప్రతి కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేందుకు ఇంటూరి నాగ్వేరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కృషి చేశారు. అప్పటి వరకు కందుకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కకావికలంగా ఉన్న పార్టీ శ్రేణులకు పూర్తిస్థాయిలో భరోసా ఇచ్చి వారిని పార్టీలో అంతర్భాగం చేసేందుకు ఇంటూరి నాగేశ్వరరావుకు చాలా సమయం పట్టింది. క్షేత్రస్థాయిలోని వర్గాలను సైతం తమ వైపునకు మరల్చుకొని పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సూచించిన ప్రతి కార్యక్రమం నిర్వహించి పార్టీ నిర్వహించిన అన్ని సర్వేలలో తొలిస్థానంలో కందుకూరును నాగేశ్వరరావు నిలిపారు. వీటితో పాటు బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ ద్వారా కందుకూరు పట్టణంలోని దాదాపు 30 వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేలా క్యాడర్‌ను సమాయత్తం చేశారు. చంద్రబాబు, నారా లోకేష్, నారా భువనేశ్వరి పర్యటనలను విజయవంతం చేసి కందుకూరులో టిడిపికి బలంగా ఉందని రుజువు చేశారు.

### టిడిపి క్యాడర్‌లో గందరగోళం

తెదేపా అధినేత చంద్రబాబు ప్రకటించిన అభ్యర్థుల తొలి జాబితాలో ఇంటూరి నాగేశ్వరావు పేరు లేకపోవడం టిడిపి వర్గీయులలో చర్చకు దారి తీసింది. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న ఇంటూరి పేరు తొలి జాబితాలో ఉంటుందని ఆ పార్టీ వర్గీయులు భావించిన ప్రకటన రాకపోవడంతో నిరాశలో ఉన్న తరుణంలో ఇటీవల వైకాపాకు, రాజ్యసభ ఎంపి స్థానానికి రాజీనామా చేసి ఈనెల 2న చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరనున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని కలవడం టిడిపిలో రాజకీయంగా దుమారాన్ని రేపుతుంది. వేమిరెడ్డి గురువారం మాచవరంలోని ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి నివాసానికి చేరుకొని 2న జరిగే టిడిపి చేరికల కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. అయితే ఎన్నికల వాతావరణం నెలకొన్న సందర్భంలో వేమిరెడ్డి, మహీధర్‌రెడ్డిని కలవడం రాజకీయ ప్రచారానికి దారితీసింది. తాను చేరబోయే పార్టీ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించేందుకు వేమిరెడ్డి రాగా మహీధర్‌రెడ్డి టిడిపిలో చేరుతున్నారనే ప్రచారం జరగడంతో నియోజకవర్గంలోని టిడిపి క్యాడర్, మహీధర్‌రెడ్డి అనుచరుల్లో గందరగోళం నెలకొంది. రాజకీయాల్లో ముప్పై ఏళ్లుగా టిడిపి, మహీధర్‌రెడ్డి మధ్య వైరం కొనసాగుతున్న తరుణంలో మహీధర్‌రెడ్డి టిడిపిలోకి వస్తే టిడిపి క్యాడర్ పరిస్థితి ఏమిటని ఆ పార్టీలో చర్చ జోరుగా జరుగుతుంది. మరోవైపు మహీధర్‌రెడ్డి తాను పోటీలో ఉంటానని అనుచరులతో చెప్పడంతో అతని అనుచరులు టిడిపి కాకపోయిన బిజెపిలో అయిన పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికే బిజెపి నేతలు సైతం మహీధర్‌రెడ్డితో టచ్‌లో ఉన్నారని అంటున్నారు. ఇప్పటికే వైకాపా తన అభ్యర్థిగా బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కందుకూరులో నిలబెట్టింది ఇక మహీధర్‌రెడ్డి తాను పోటీలో ఉంటానని చెప్పడం వెనుక ఆయన పార్టీ మారుతారా అనే చర్చ జరుగుతుంది. టిడిపిలోకి వెళ్లాలంటే మూడు దశాబ్దాల రాజకీయ వైరంలో ఆ పార్టీలో మహీధర్‌రెడ్డి పొసిగే పరిస్థితులు పెద్దగా కనిపించడం లేదు. మహీధర్‌రెడ్డి టిడపిలోకి వెళ్లిన ఆయన అనుచరగణం ఆయనతో కదిలే పరిస్థితి లేదు. అలాగే టిడిపి వర్గీయులు కూడాపూర్తి స్థాయిలో సహకరించే పరిస్థితులు లేవు. కందుకూరులో ఇప్పటికే టిడిపి బలంగా ఉన్న తరుణంలో ఈనెల 5న జరగనున్న శంఖారావం ఏర్పాట్లను చూడాలని పార్టీ అధిష్టానం నాగేశ్వరరావుకు ఆదేశించి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో మార్పు నిర్ణయం ఉండదని టిడిపి సీనియర్లు అంటున్నారు. మహీధర్‌రెడ్డి సైతం వేమిరెడ్డితో జరిగిన సమావేశం నేపథ్యంలో తన రాజకీయ నిర్ణయం ఏమిటనేది శుక్రవారం తన అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. అయితే వేమిరెడ్డిని కలిసేందుకు ప్రధానంగా ఈనెల 2న టీడీపీలో చేరుతున్న సందర్భంగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వైసిపికి చెందిన బడా నాయకులు, పార్టీ శ్రేణులు టిడిపిలోకి వచ్చే విధంగా చేసేందుకు వేమిరెడ్డి తీవ్రంగా దృష్టి పెట్టారు. వైసిపికీ దూరంగా ఉన్న కందుకూరు సిట్టింగ్ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని కలిసి తన వైపు వచ్చేలా ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టు తెలుస్తుంది. తను నెల్లూరు పార్లమెంటు పరిధిలో ఎంపీగా పోటీ చేస్తున్నందున కందుకూరులో మహీధర్‌రెడ్డి అనుచరుల ఓటు బ్యాంకును టిడిపికి మళ్లించే విధంగా వేమిరెడ్డి, మహీధర్‌రెడ్డితో చర్చించినట్టు సమాచారం. తెలుగుదేశం గెలుపుతో పాటు తన గెలుపునకు మహీధర్ రెడ్డి సహకారం కోరేందుకు వచ్చినట్లు తెలుస్తోంది.

### నా ఫోటో ఎందుకు.. జగన్ ఫోటో వేసుకో...

కందుకూరు వైకాపా సమన్వయకర్తగా నియమితులైన ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్ కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా బుర్రా తనకు మద్దతు ఇవ్వాలని మీ ఆలోచనల ప్రకారం ముందుకు వెలుతానని కోరినట్లు సమాచారం. ఇదే తరుణంలో తన ప్రచారానికి ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఫోటో వినియోగించుకుంటానని బుర్రా కోరగా నా ఫోటో ఎందుకు మీ జగన్ ఫోటో పెట్టుకోండని సూచించారు. తాను ఏం చేశానని తనకు దూరంపెట్టారో జగన్ చెప్పాలని బుర్రాను ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి అడినట్లు సమాచారం. ఎమ్మెల్యే ఆశీస్సులతో ముందుకు వెళుతానని బుర్రా అంటున్న ఆ స్థాయిలో మహీధర్‌రెడ్డి సహకరించే పరిస్థితులు కనిపించడం లేదని వైకాపా వర్గీయులు అంటున్నారు. ఇదే సమయంలో వైకాపా వర్గీయులు పూర్తిగా మహీధర్‌రెడ్డి పక్షాన నిలబడే పరిస్థితులు లేవనేది స్పష్టమౌతుంది.

- కందుకూరులో కలవరంలో టిడిపి, వైకాపా పరిస్థితి
- పోటీలో ఉంటాను?: మహీధర్‌రెడ్డి
- శంఖారావం ఏర్పాట్లలో ఇంటూరి నాగేశ్వరరావు
- మానుగుంట ఆశీస్సులతో ముందుకు వెళతా: బుర్రా
- టిడిపి చేరికల కార్యక్రమానికి మహీధర్‌రెడ్డిని ఆహ్వానించిన వేమిరెడ్డి
- మహీధర్‌రెడ్డి టిడిపిలో చేరుతున్నారని జోరుగా ప్రచారం
- గందరగోళంలో టిడిపి శ్రేణులు, మహీధర్‌రెడ్డి క్యాడర్
- పార్టీ కార్యక్రమాల్లో టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆయన సతీమణి
- బుర్రా రాకతో మహీధర్‌రెడ్డికి దూరమైన వైకాపా క్యాడర్
- నా ఫొటో ఎందుకు.. మీ జగన్ ఫొటో వేసుకో: బుర్రాతో మహీధర్‌రెడ్డి
- మూడు దశాబ్దాలుగా మహీధర్‌రెడ్డి, టిడిపి మధ్య ఫైట్
- ఓటు బ్యాంకును టిడిపికి మళ్లించేందుకు వేమిరెడ్డి ప్రయత్నాలు
- మహీధర్‌రెడ్డి వస్తే పార్టీకి దూరం అంటున్న టిడిపి వర్గీయులు
- నేడు తన అనుచరులతో మహీధర్‌రెడ్డి సమావేశం - రాజకీయ నిర్ణయం

# మెప్మా కుంభకోణంలో అసలైన దోషులను అరెస్టు చేయండి

**రూ.100 కోట్ల కుంభకోణంలో ఏడుగురు అధికారుల సస్పెండ్ హాస్యాస్పదం**

**విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: మెప్మాలో నకిలీ డ్వాక్రా గ్రూపుల రూ.100 కోట్ల కుంభకోణంలో అసలైన దోషులను అరెస్టు చేయాలని తెలుగు దేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. 16 రోజులు విచారణ అనంతరం 7 మంది మెప్మాలో అధికారులను సస్పెండ్ చేయడం హాస్యాస్పందంగా ఉందని గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాయకులు ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా నేతలు కామేపల్లి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ భూషణ్, చుండి శ్యాం, బండారు మదన్, పాలపర్తి లక్ష్మి నారాయణ, వాసు మాట్లాడుతూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. మెప్మాలో సుమారు 100 కోట్ల మేర కుంభకోణం జరిగిందని, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. విచారణకు ప్రభుత్వ ఉన్నతాధికారులను కేటాయించారు. 16 రోజుల విచారణ అనంతరం మెప్మాలో నిధులు గోల్ మాల్‌కు సంబంధించి 4 బ్యాంకుల్లో రూ 12 కోట్ల మేర కుంభకోణం జరిగిందని తేల్చారు. ఈ నిధుల గోల్ మాల్ విషయంలో మెప్మాలో పని చేసే 5 మంది ఆర్పీలు, ఇద్దరు సిఎల్‌ఆర్‌పిలను సస్పెండ్ చేసినట్లు కమిటీ ప్రకటించింది. గతంలో మేయర్ చెప్పిన విధంగా విచారణ కమిటీ 16 రోజులు తర్వాత చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నిజమైన దోషులను పట్టుకోమన్న మా డిమాండ్‌ను అధికార పార్టీ నేతల వత్తిళ్ళకు తలొగ్గి ప్రభుత్వం యంత్రాంగం నీరుగారుస్తుందన్నారు. ఇదే విధంగా గుంటూరులో ఇలానే జరిగితే కుంభకోణంలో సంబంధం ఉన్న ప్రతీ ఒక్కరిని అక్కడ జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు గుర్తు చేశారు. అదే విధంగా ఇక్కడ జరిగిన మెప్మాలో రూ 100 కోట్ల కుంభకోణంలో ఉన్న అసలైన దోషులను గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.








# కనిగిరి ప్రజలకు రుణపడి ఉంటా

**కందుకూరుకు వెళ్తుంటే బాధగా ఉంది**

**ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్**


కనిగిరి, మేజర్‌న్యూస్: పదేళ్ళపాటు తనను ఆదరించిన కనిగిరి నియోజకవర్గం ప్రజలకు ఎల్ల వేళలా రుణపడి ఉంటానని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్ఆర్ భవన్ లో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2014లో జరిగిన ఎన్నికలలో తనను కందుకూరులో వద్దు కనిగిరిలోనే పోటీ చేయమని చెపితే కనిగిరిలో పోటీ చేసి చాలా తక్కువ ఓట్లతో ఓడిపోయానని తెలిపారు. వైసీపి నాయకులు, కార్యకర్తల ఆదరాభిమానాలు, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో 2019 లో 42 వేల మెజారిటీతో గెలవడం జరిగిందన్నారు .ప్రస్తుతం తనను సీఎం కందుకూరు నియోజకవర్గంలో వైసీపి అభ్యర్థిగా పోటీ చేయమని ఆదేశించి కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించారని తెలిపారు. కందుకూరు బాగా ఉన్నప్పటికీ కనిగిరిని, తన ఇంటిని వదిలి పోవాలంటే చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న ఆదేశాలను ఎల్లప్పుడూ శిరసా వహిస్తానని 40 రోజుల నుంచి నన్ను జగనన్న కందుకూరులో నిలబడమని కోరుతూ ఉండగా నేను కనిగిరి కావాలని పట్టుబట్టానని కానీ జగనన్న నన్ను కందుకూరులోనే నిలబడాలని కోరగా ఆయన ఆదేశాలకు అనుగుణంగా కందుకూరులో పోటీ చేస్తున్నానని కందుకూరు ప్రజలందరూ జగనన్న ముఖం చూసి ఆయన చేస్తున్న అభివృద్ధి కోసంఅయినా ఓట్లు వేసి నన్ను నన్ను గెలిపిస్తారని అన్నారు. నేను కందుకూరులోఎమ్మెల్యేగా గెలిచినా కనిగిరి వారికి కూడా ఎప్పుడూ అందుబాటులోనే ఉంటానని వారి అవసరాలను తీర్చడానికి ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, మూడమంచు వెంకటేశ్వర్లు, వైసీపి అధ్యక్షులు సంగు సుబ్బారెడ్డి,జి హుస్సేన్ రెడ్డి, డాక్టర్ పెరుగు మురళి, మూలే మాలకొండ రెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి, మహిళ అధ్యక్షులు తమ్మినేని సుజాత, వైసీపి నాయకులు జిలాని, కంటూ గురవయ్య, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా టీమ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెండా సభతో దద్దరిల్లిన తాడేపల్లి ప్యాలెస్

**అడ్డంకులు సృష్టించినా తరలివచ్చిన జనం - రాష్ట్ర భవిష్యత్తు కోసం దొంగలతో యుద్ధం**

**వైకాపా పాలనలో హత్యలు దౌర్జన్యాలు - పేదలను అప్పులు పాలు చేసిన ఘనత జగన్‌దే**

**ఉచితంగా ఇచ్చిన ఇళ్లకు జగన్ వసూళ్లు - బాపట్ల పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి**



పర్చూరు, మేజర్‌న్యూస్: తాడేపల్లి గూడెంలో తెలుగుదేశం జనసేన ఉమ్మడి తెలుగు జన విజయకేతనం జండా సభ జన జాతరతో తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. తెలుగు జన విజయకేతనం సభను పండుకోవాలని చూస్తే... తెలుగు జనం ఆశీర్వదించారని గుర్తు చేశారు. అధికార పార్టీ ఎన్ని ఆటంకాలు సృష్టించిన కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం వైఎస్సార్సీపీ దొంగలకు వ్యతిరేకంగా తేదేపా జనసేన పోరాడుతున్నాయని దీనికి ప్రజల స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారన్నారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకం అన్నారు. టీడీపీ జనసేన చేతులు కలిపింది మా వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధికారం కోసం కాదని 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపాం అన్నారు.ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇది అని పేర్కొన్నారు.

రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలని పిలుపునిచ్చారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారని గుర్తు చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైకాపా ఎమ్మెల్సీ అనంత్ బాబు హత్య చేసి ఆ, మృతదేహాన్ని వారి ఇంటికి డోర్ డెలివరీ చేశారని ఇది అధికార పార్టీ దౌర్జన్యానికి పరాకాష్ట అన్నారు. టీడీపీ అన్న క్యాంటీన్లు తెరిచి పేదలకు రూ.5తో భోజనం పెడితే జగన్ రెడ్డి వాటిని మూయించి పేదలకు ఆకలి మిగిల్చాడన్నారు. కరోనా సమయంలో ఫేస్ మాస్క్ అడిగినందుకు దళిత వైద్యుడు సుధాకర్ను మానసిక వికలాంగుడిగా ముద్రవేసి చంపారని గుర్తు చేశారు. వైఎస్సార్సీపీ వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడని ఇలాంటి దుష్ట పాలన అవసరమా అని ప్రశ్నించారు. వై నాట్ 175 అంటున్నాడు జగన్ రెడ్డి ఆయనకు మనం ఎందుకు ఓటు వేయాలో అడుగుతున్నాం, ఆయన ఏం సాధించారో చెప్పాలన్నారు. జాబ్ క్యాలెండర్ ఎక్కడ?, డీఎస్సీ ఎక్కడ? ఉచిత ఇసుక ఎక్కడ?, ప్రజల వద్దకు వచ్చే వైసీపీ నాయకులను ప్రశ్నించాలన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం సూపర్ 6 ని ప్రవేశపెట్టాం అన్నారు. రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్ టీడీపీ దగ్గర ఉందన్నారు. ప్రజా రంజక పాలన సాగించి సంక్షేమ పథకాలు అమలు చేస్తాం అన్నారు. సాగునీరు అందించి రైతులను ఆదుకుంటాం, యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం, సంక్షేమ పాలన ద్వారా సంపాదించిన సొమ్మును పేదలకు అందజేస్తాం అన్నారు. టీడీపీ జనసేన పొత్తు సూపర్ హిట్.. టీడీపీ విన్నింగ్.. వైకాపా లూసింగ్ అన్నారు.

### ఇళ్ల పేరుతో పేదల్ని అప్పుల పాలు చేసిన జగన్

ఇండ్ల నిర్మాణం పేరుతో సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలందరినీపాలు చేశాడని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఏడాదికి 5 లక్షల చొప్పున మొత్తం 25 లక్షల ఇళ్లు నిర్మించి ఉచితంగా ఇస్తానని హామీనిచ్చి సీఎం జగన్ మాట తప్పి మడమ తిప్పారన్నారు. ఉచితంగా ఇవ్వకపోగా గృహ నిర్మాణం పేరుతో పేదల్ని అప్పుల పాలు చేశారని గృహాలు నిర్మించుకోకపోతే పట్టాలు రద్దు చేస్తామని బెదిరించి పేదల చేత అప్పు చేసి ఇళ్లు కట్టించారనివారికి బిల్లులు చెల్లించక అప్పుల పాలు చేశారన్నారు.ఇళ్ల పేరుతో డ్వాక్రా మహిళలు ఒక్కొక్కరి పేరుతో రూ.35 వేలు చొప్పున మొత్తం రూ.3,866 కోట్లు అప్పులు తెచ్చి మహిళల నెత్తిన వేల కోట్లు అప్పులు నెత్తిన పెట్టారని చెప్పారు.

అంతేకాకుండా టిడ్కో ఇళ్లను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారన్నారు. ఓటిఎస్ పేరుతో ఎన్టీఆర్, చంద్రబాబు ఉచితంగా ఇచ్చిన ఇళ్లకు బలవంతంగా రూ.10వేల నుండి రూ.30వేలు జగన్ రెడ్డి వసూలు చేశారని మండిపడ్డారు. ఊరికి దూరంగా, నివాసయోగ్యం కాని సెంటు పట్టా ఇచ్చారన్నారు. చంద్రబాబు 2 సెంట్లు ఇస్తే దాన్ని సెంటుకు కుదించారన్నారు. రూ.7వేల కోట్లకు పైగా ఎమ్మెల్యేలు, మంత్రులు సెంటు పట్టాలో కుంభకోణం చేశారని ఆరోపించారు.భారతి సిమెంటులో బూడిద కలిపి కట్టిన ఇళ్లు కూలి పోతున్నాయన్నారు. చంద్రబాబు 5 ఏళ్లల్లో 12 లక్షలు నాణ్యమైన ఇళ్లు కట్టగా జగన్ హయాంలో 10 శాతం కూడా ఇళ్లు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. జగన్ కేంద్రం ఇచ్చిన రూ.1.80 లక్షలతోనే సరిపెట్టాడని దానికి రాష్ట్ర నిధులు ఇవ్వలేదన్నారు. చంద్రబాబు కేంద్రం ఇచ్చిన నిధులకు తోడు గ్రామాల్లో ఇళ్లకు రాష్ట్ర నిధుల నుండి రూ.50 వేలు, పట్టణాల్లో ఒక లక్ష రూపాయలు అధనంగా ఇచ్చారని గుర్తు చేశారు.రూ.320 ఉన్న భారతి సిమెంట్ జగన్ పాలనలో రూ.420కి పెంచారన్నారు. ఐరెన్ చంద్రబాబు పాలనలో రూ.45 వేలు ఉండగా, జగన్ పాలనలో రూ.68 వేలకు పెంచారని,ఇసుక ట్రాక్టర్ రూ.5వేల నుండి రూ.15వేలకు పెంచారన్నారు. ఈ రోజు చిన్న ఇళ్లు కట్టాలన్నా రూ.5లక్షలకు తక్కువ కాదని పేదల ఇంటి కలను జగన్ కలగా మిగిల్చారన్నారు.

## పదవీ విరమణ పొందిన ఎస్ బి ఎస్సై ని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు సేవలు అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కొనియాడినారు. సుమారు 41 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి పదవి విరమణ పొందిన ఎస్.ఐ వి.సీతారామనాయుడు ను ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబసభ్యుల సమక్షంలో దుశ్శాలువాతో ఘనంగా సన్మానించినారు. ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం జే.బి కృష్ణాపురం గ్రామానికి చెందిన వి.సీతారామనాయుడు 1983 వ సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో ప్రవేశించి నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ వివిధ పదోన్నతులు పొంది 2018 వ సంవత్సరంలో ఎస్సైగా అప్పటి గుంటూరు జిల్లా వినుకొండ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్ళి సుమారు మూడున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించి అనంతరం 2022వ సంవత్సరంలో నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాకు బదిలీ పై వచ్చినారు. పోలీస్ శాఖలో ఎంతో కీలకమైన స్పెషల్ బ్రాంచ్ విభాగంలో సుమారు రెండు సంవత్సరాల పాటు విధులు నిర్వహించి పదవి విరమణ అయ్యారని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జున రావు, వెల్ఫేయిర్ ఆర్.ఐ డి.శ్రీనివాసరెడ్డి, ఎస్.ఐ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బలిజేపల్లిలో ఘనంగా రామాలయ పునః ప్రతిష్ట



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు మండలంలోని బలిజేపల్లి గ్రామంలో పునర్నిర్మాణం చేసిన రామాలయం లో విగ్రహం పునః ప్రతిష్ట కార్యక్రమం గురువారం ఉదయం గం 11:25 లకు ఘనంగా నిర్వహించారు.శాలివాహన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆలయం పునః ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ మంత్రి,టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు హాజరై స్వామి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు.వేద పండితులు మంత్రోచరణ ల మధ్య ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తో పాటు టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయ్ బాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు నిజాంపట్నం సత్యనారాయణ,దొప్పలపూడి సుధాకర్,జనసేన నాయకులు ఊసా రాజేష్,బెల్లంకొండ వెంకటేశ్వర్లు,పరిశా శివరామకృష్ణ,వేజెండ్ల గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.ఆలయ పున ప్రతిష్ట కార్యక్రమాన్ని శాలివాహన సంఘం, ఆలయ పునర్ నిర్మాణ కమిటీ సభ్యులు వల్లూరు బుజ్జిబాబు, వేజెండ్ల మల్లికార్జున, అప్పారావు,యర్రవరపు రాములు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా అన్నసంతర్పణ నిర్వహించారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సీతా రాముల వారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తాను పాల్గొని పూజలు నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు.బాపట్ల పట్టణంలోని కొత్రవారివీధి శ్రీ రామచంద్ర స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామస్తుల సహాయ సహకారాలతో గ్రామంలో దేవతామూర్తులను ప్రతిష్టాపన చేసుకోవడం అభినందనీయం అన్నారు. స్వామి అమ్మవార్లకు ప్రతిరోజు పూజలు చేస్తూ గ్రామం అభివృద్ధి చెందాలని, ప్రజలంతా బాగుండాలని వేడుకోవాలన్నారు. అయోధ్యలో 500 సంవత్సరాల కలగా ఉన్న రామయ్య దేవాలయాన్ని కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో,ప్రత్యేక కమిటీ నేతృత్వంలో నిర్మాణానికి నోచుకుందని స్వామివారి దర్శన భాగ్యం కలుగుతుందని అవకాశమున్న భక్తులందరూ కూడా అయోధ్యలో ఉన్న రామయ్య ని దర్శించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తోట గోపి, కొత్ర మణికంఠ, కోత్ర సాంబశివరావు, పసుపులేటి మహేష్, గ్రామస్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటు వేద్దాం రాష్ట్ర కళా యాత్రను జయప్రదం చేయండి కరపత్రాలు ఆవిష్కరణ



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో బాపట్ల ఎన్జీవో హోమ్ లో బాపట్ల ఆహ్వాన కమిటీ నిర్వహణ లో మార్చి 3వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని బోలోపేతం చేద్దాం రాష్ట్రస్థాయి ఓటరు చైతన్య కళా యాత్ర జయప్రదం చేయాలని బాపట్ల ఆహ్వాన సంఘం పిలుపు. ఈ సందర్భంగా బాపట్ల లోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర కళా యాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీవి బ్రహ్మం అధ్యక్షతన బాపట్ల ఆహ్వాన కమిటీ అధ్యక్షులు, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రాణమని ప్రజలందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బాపట్ల ఆహ్వాన కమిటీ కార్యదర్శి, జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ 2024లో జరగనున్న ఎన్నికలు అత్యంత కీలకమైనవని భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయటం, ప్రజాస్వామ్య చైతన్యాన్ని పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే శ్రీహరి , బాపట్ల పట్టణ కార్యదర్శి జెవి కృష్ణారావు, ప్రొఫెసర్ కారుమంచి విజయకుమార్,టి శంకర్ ప్రసాద్,కేఎన్.దీక్షితులు, డివి సుబ్బారావు, రావూరి నరసింహ వర్మ, ఎస్ఎన్ గుప్తా ,తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు





రేపల్లె మేజర్‌న్యూస్: రానున్న వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను అవసరమైన ప్రదేశాలలో మజ్జిగను ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ తెలిపారు. గురువారం పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాల్ నందు ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని అంకమ్మ చెట్టు, ఆజాద్ ఉర్దూ స్కూల్, స్థానిక తాసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ ఆఫీస్, బస్టాండ్ సెంటర్, లక్ష్మీ టాకీస్ సెంటర్, బేతపూడి సెంటర్, జగనన్న కాలనీ, వేపాలమ్మ చెట్టు, వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ముందుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ బి ఆర్ శేషాద్రిని పాలక మండల సభ్యులకు పరిచయం చేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో 47 లక్షల 40 వేల రూపాయలతో రానున్న నెలలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టుతున్నామని తెలిపారు. అందులో భాగంగానే చలివేంద్రాలు ఏర్పాటుకు ఐదు లక్షలు రానున్న సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ బూత్ ల వద్ద ఓటరుకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలింగ్ బూత్ ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించుట కొరకు ఐదు లక్షలు పట్టణంలో మురుగు నీటి పారదల నిమిత్తం సిసి డ్రైన్ ల కొరకు 12 లక్షల 45 వేల రూపాయలు సీసీ రోడ్ల నిమిత్తం 19 లక్షల రూపాయలను అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకొని ట్యాంకర్ల ద్వారా అవసరమైన వార్డుల్లో మంచినీటిని సరఫరా చేసేందుకు ఆరు లక్షల రూపాయలను కేటాయించినట్లు ఆయన తెలిపారు అనంతరం అజెండాలో పొందుపరిచిన 27 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బిఆర్ శేషాద్రి, పురపాలక సంఘ మేనేజర్ బి.వి.ఎస్ శేఖర్ రావు, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రోహిణి, పాలక మండలి సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ హెల్త్ క్లినిక్ ప్రారంభం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల పరిధిలోని పాతనందాయ పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ను ప్రారబించిన ఆంధ్రరాష్ట్ర మాజీ డెప్యూటీ స్పీకర్, శాసన సభ్యులు కొన రఘుపతి , దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి , కొన ప్రభాకరరావు విగ్రహాలు ఆవిష్కరించి, వైఎస్ఆర్ ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావూరి చిట్టెమ్మ, మండల అధ్య క్షులు యల్లవుల ఏడుకొండలు, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సితారామి రెడ్డి గారు, ఎంపీపీ యారం వనజ ఎంపీటీసీ లు తాండ్ర సాంబశివరావు, షేక్ ఆసిఫ్, వైఎస్సార్సీపీ నాయకులు చీరాల సత్యనారాయణ రెడ్డి, కావూరి శ్రీనివాస రెడ్డి, తాజ్ , స్థలదాత తునుగుంట్ల జగదీష్, గ్రామ పెద్దలు, ప్రజలు వైఎస్సార్సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటింటికి టీడీపీ మేనిఫెస్టో



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాబోయే తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చటం జరుగుతుందని జడ్పిటిసి సభ్యులు, టిడిపి నాయకుడు నర్రా సుబ్బ య్య, నిజాంపట్నం సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ తెలియజేశారు. బుధవారం అమ్ముదాల పల్లి పంచాయతీ బాల వారి పాలెం, గాజుల వారి పాలెం గ్రామాలలో పర్యటించి టిడిపి జనసేన ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు వారి సమస్యలు తెలుసుకుని టిడిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో చంద్ర బాబు నాయుడుని, రేపల్లె నియోజక వర్గం లో అనగానే శక్తి ప్రసాద్ ని మీరంతా ఆశీర్వదించి ఆఖండమెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఈ సం దర్భంగా గాజువారిపాలెంలో 20 మంది వైసీపీ కార్యకర్తలు అనగాని శివప్రసాద్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ యాదవ్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ యాదవ్, నాయుడు గోపి, కూచిపూడి మోహన్ రావు, టిడిపి జనసేన నాయకు లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు నిత్యావసరాల పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దైనందిన జీవితంలో నిత్యం వినియోగించుకునే పలు రకాల వస్తువు లను పంచాయతీ సర్పంచ్ ధారా రవికిరణమయి చన్నయ్య,ఉపసర్పంచ్ బుర్లె రామ ప్రసాదు, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాస రావు,తదితర పంచాయతీ సభ్యు లు అందించారు.నిత్యం వినియోగించుకునే,బాత్ సోప్ లు,బట్టల సబ్బులు, తల నూనె, రెండు జతల చెప్పులు,రెండు కండవాలు, కాస్మోటిక్స్ తదితర వస్తువులు ఏడాది పొడవునా సరిపడె విధంగా అందించారు.ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

## ఆల్ తెలుగు ప్రజా పార్టీ ప్రజా సంక్షేమానికి 22 గ్యారంటీల కరపత్రిక ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పటేల్ నగర్ ఫస్ట్ లైన్ ఆల్ తెలుగు ప్రజా పార్టీ జిల్లా కార్యాలయం నందు అధ్యక్షులు డాక్టర్ కటికల శివ భాగ్య రావు ఆదేశాలు మేరక ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి 22 గ్యారెంటీ సేవల కరపత్రిక ఆవిష్కరించారు బాపట్ల నియోజకవర్గ విభాగాల అధ్యక్షులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆల్ తెలుగు ప్రజా పార్టీ విజయ డంకా మోగిస్తుందని మేము ప్రవేశపెట్టిన 22 గ్యారంటీల సేవలను ప్రజలకు చేరువు చేయటానికి కరపత్రిక ఆవిష్కరించినట్టు తెలిపారు. వీటిలో ప్రధానంగా రైతే రాజు-ఉచితంగా విత్తనాలు ఎరువులు పంపిణీ, పుట్టుకతోనే లక్షాధికారి, భూమి భరోసా, ఆధార్ కార్డుతో పది లక్షల ఋణం, ఉచిత విద్య, ఉచిత వైద్యం, గుడిసెలు లేని రాష్ట్రం, నిరుద్యోగ నిర్మూలన, కుటీర పరిశ్రమలు, సబ్ ప్లాన్ నిధులు, మైనారిటీలకు సబ్ ప్లాన్, అవినీతి నిర్మూలన, మద్యపాన నిషేధం, ప్రజలకు ఉచిత న్యాయం, వాలంటీర్లకు 15000 జీతం, ఓసీలకు రిజర్వేషన్స్, స్త్రీలకు రిజర్వేషన్స్, కులరహిత సమాజానికి సమత కులం ఏర్పాటు, ఎస్సీలకు మత స్వేచ్ఛ, ఎస్సీ ఎస్టీ ముస్లిం క్రిస్టియన్ బుద్ధిష్టులకు ప్రత్యేక నియోజకవర్గాలు, ప్రతి కులానికి రాజకీయ ప్రాతినిధ్యం, మండల కమిషన్ వంటి సంఘాల నివేదికల అమలు చేస్తామని. ఈ సేవలన్నీ ప్రజల ప్రయోజనం అభివృద్ధి కోసమే ప్రవేశపెట్టామని మా సంకల్పం బీసీ ముఖ్యమంత్రి, అవినీతి రహిత పాలన అదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కటికల మోషే యువజన విభాగ అధ్యక్షులు, మోపర్తి జేసుదాసు నిరుద్యోగ నిర్మూలన విభాగం అధ్యక్షులు, జంగా నాగేశ్వరరావు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ సోషల్ మీడియా విభాగ అధ్యక్షులు, దాసరి లక్ష్మి మహిళా విభాగ మండల అధ్యక్షులు, కే మోహన్ జిల్లా కార్యాలయ సహాయకులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశ హాలులో పనిచేయని మైకులు




రేపల్లె మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణ అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయడానికి చర్చించడానికి వేదికగా మారిన కౌన్సిల్ సమావేశ హాలులో మైకులు పనిచేయకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది నెలకు ఒకసారి రానున్న నెలలో పట్టణంలో ఏమి అభివృద్ధి చేస్తున్నాము ప్రజలకు తెలియజేసేందుకు వాటిని అమలు పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడానికి కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు అయితే నెలకొకసారి కదా అని కౌన్సిల్ సమావేశం కౌన్సిల్ హాలు మెయింటినెన్స్ చేయించడంలో విఫలం అయ్యారని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు గురువారం జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో అజెండాలోని అంశాలను సభ్యులు ముందు ఉంచడానికి సిబ్బంది ప్రయత్నం చేయగా మైకులు పనిచేయడం లేదు అంతేకాకుండా మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ ఏఏ పనులు అమలు చేస్తున్నాము అనేది సభ ముందు ఉంచడానికి ప్రయత్నం చేయగా మైకులు పనిచేయకపోవడంతో చేసేదేమీ లేక దగ్గరగా మాట్లాడవలసిన పరిస్థితి ఏర్పడింది సిబ్బంది పరిపాలన సిబ్బంది యొక్క పనితీరు తేటతెల్లమవుతుంది. కౌన్సిల్ సమావేశ మందిరంలో మైకు వద్ద ఉన్న విద్యుత్ వైర్లను చూస్తే ప్రమాదం జరిగే పరిస్థితులు ఎక్కువగానే కనపడుతున్నాయి. ప్రజా ప్రతినిధులు పట్టణ అభివృద్ధి పై పర్యవేక్షించే సమావేశ మందిరంలోని అసంపూర్తిగా విద్యుత్ వైర్ల కూడలి ప్రమాద భరితంగా ఉండడం విశేషం. అధికారులు ఇప్పటికైనా గమనించి కౌన్సిల్ సమావేశ మందిర హాలులో మైకులు విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా పర్యవేక్షించాలని కోరుతున్నారు.మైకుల నిర్వహణ సిబ్బందిపై ఆగ్రహంకౌన్సిల సమావేశ మందిరంలో మైకులు పనిచేయకపోవడం పట్ల మున్సిపల్ నూతన కమిషనర్ బి ఆర్ శేషాద్రి సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పొరపాట్లు మరోసారి జరిగితే సహించేది లేదని సమావేశానికి ముందుగానే అన్నింటిని పర్యవేక్షించుకుని ప్రజా ప్రతినిధులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చూడాలని సూచించారు.

## వసంత పంచమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళ ప్రముఖ్ బండ్రెడ్డి రజిని ఆధ్వర్యంలో మాఘమాసం సందర్భంగా వసంత పంచమి పురస్కరించుకొని సముద్ర స్నానం, పురాణ పఠనం,జపం, తర్పణం చేసి ముత్తయిదువులకు పండు తాంబూలం అందించారు. ఈ సందర్భంగా రజనీ మాట్లాడుతూ మాఘంలో మాఘ పురాణం చదవడం వల్ల సమస్త పాపాలు తొలగుతాయి. పుణ్య నదీ స్నానం గానీ, సముద్ర స్నానం గానీ చేయడం వల్ల శరీరానికి మంచి ది.మనస్సుకు శాంతి కలిగి ఆధ్యాత్మిక చింతన ఏర్పడుతుంది. స్నాన విధి అంటే పుణ్య నదికి వెళ్లి నదీ దేవతకు నమస్కరించి సబ్బులు / షాంపూలు వాడకుండ మూడు మునకలతో స్నానమాచరించి దేవతలు,పితృదేవతలకు తర్పణాలు వదిలి తమకు ఇష్టమైన దైవాలను తలచుకొని నమస్కారం చేసి రావడం. ఎవరైతే మాఘ మాసంలో పుణ్య స్నానం లేదా నిత్యం ఇంటి వద్దే దైవస్మరణ చేసి స్నానమాచరిస్తారో వారి పాపాలు నశించి పుణ్యం లభిస్తుందని మాఘ పురాణం చెబుతోంది. ఉత్తరాయణంలో ముఖ్యమైన పండుగలన్నీ మాఘ మాసంలోనే వస్తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు బుర్లె రత్తయ్య, భవనారాయణ, సింగారావు, మద్దుల వెంకటేశ్వర్లు, అంగలకుదురు నటరాజన్, గృహలక్ష్మి, లలితా, విజయ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆరుంబాక పంచాయతీ యేమినేని వారి పాలెం గ్రామానికి చెందిన బందారు వీరాచారి 45 బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక టిడిపి నాయకులు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సొంత నిధుల నుండి పదివేల రూపాయలు టిడిపి నాయకులు పంపగా గురువారం టిడిపి నాయకులు యేమినేని వారి పాలెం లోని మృతి చెందిన వీరాచారి మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆయన కుటుంబ సభ్యులకు అందజేసి, అలాగే అదే గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న బెల్లంకొండ పరిశుద్ధ రావుకు 5000 రూపాయలు అందించారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి, సీనియర్ నాయకులు ఎంఆర్కె మూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె సాంబశివరావు, ఈ ఊరి కృష్ణారావు, యేమినేని కోటయ్య స్వామి, నాగుల పున్నారావు, నాగుల తిరుపతిరావు, దాసరి రమణ, పుల సాంబయ్య, ఈ ఊరి దుర్గాప్రసాద్, యేమినేని సుబ్రహ్మణ్యం, తాత బుజ్జి బాబు, జంపాని బుజ్జిబాబు, వేము మోహన్ బాబు, వేము సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డికి తాడేపల్లిగూడెం సభతో వణుకు మొదలైంది



రేపల్లె, మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెం సభతో తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు మొదలైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) అన్నారు. పట్టణంలోని 15, 16 వార్డుల్లో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారము నిర్వహించారు. ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ కరపత్రాలను అందజేశారు. ఈ సంద్భంగా జీయస్ మట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మేలు చేయాలనె సంకల్పంతో వైసిపి దొంగలపై టిడిపి, జనాసేన సైనికులు పోరు సాగించారని తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ వ్యక్తిగత ప్రయోజనాలు కోసం కాకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసం ఉమ్మడి అజెండాతో ముందుకు వెళుతున్నారని వివరించారు. వైసిపి పాలనలో రాష్ట్రం అన్నిరంగాలలో దివాళా తీసిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపిస్తే రాష్ట్రం మరింత దిగజారిపోతుందని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజా శ్రేయస్సు జనసేన టిడిపి తోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన నాయకులను గెలిపించి ప్రజాస్వామ్యం బద్ధమైన ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. బటన్ నొక్కి అరాచక పాలన తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జీపి రామారావు, తాత ఏడుకొండలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ వెనిగళ్ళ సుబ్రమణ్యం నాయకులు జానకిరామయ్య, కేసన నరసింహారావు, దేవగిరి రవి, గొట్టిపాటి మహేష్, గుర్రం మురహరి రావు, డొక్కు బుజ్జి,దేవగిరి రవిశంకర్, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పికట్ల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నరేంద్ర వర్మ




బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, అప్పికట్ల గ్రామం లో వెంచేసియున్న శ్రీ గంగ పార్వతి సమేత ఓంకార లింగేశ్వర స్వామి దేవాలయం నందు శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు.

## కో ఆప్షన్ సభ్యురాలుగా నాగ జానకి దేవి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణ పురపాలక సంఘం లో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా పట్టణానికి చెందిన డొక్కు నాగ జానకి దేవి నియమితులయ్యారు. గతంలో పనిచేసిన డొక్కు వీరయ్య అనారోగ్యంతో మరణించడంతో ఆయన స్థానంలో నూతనంగా నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవికి ఎంపిక చేసినందుకు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు,ఇంఛార్జి డాక్టర్ గణేష్, వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, వైయస్సార్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తలపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మున్సిపల్ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ గా బి.ఆర్ శేషాద్రి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణ పురపాలక సంఘం నూతన కమిషనర్గా బిఆర్ శేషాద్రి బాధ్యతలు స్వీకరించారు సాధారణ బదిలీలలో భాగంగా పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తూ రేపల్లె మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులు సహాయ సహకారాలతో కృషి చేస్తానని తెలిపారు.

## దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ట



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి గ్రామంలో శ్రీసీతా రామ కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన రామాలయంలో శ్రీ సీతా రామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవోపేతం గా జరిగింది.ఈ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైఖానస స్మార్త పండిత పరాశరం విజితేంద్ర,దివి నాగ శేషాచార్యుల పర్యవేక్షణలో విగ్రహాల ప్రతిష్ట గురువారంజరిగింది. ఆలయంలో విఘ్నేశ్వర పూజ పుణ్యాహవచన తేతాగ్ని ప్రణయం, ఆధివాసాంగ హోమం తదితర కార్యక్రమాలునిర్వహిం చారు. హో మ పూజలో వేల్పూరి పెద శ్రీనివాస రావు, వేల్పూరి బాలసుబ్రమణ్యం(చిన్నారి), వేల్పూరి నారాయణరావు, వేల్పూరి నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## దాసరి ఏసు పాదంకి నివాళులర్పించిన నరేంద్ర వర్మ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, గుడిపూడి గ్రామానికి చెందిన దాసరి ఏసుపాదం మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి గురై ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులార్పించిన బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు.

## మోహనరావు సేవలు వెలకట్టలేనివి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో 32 సంవత్సరాల పాటు పంచాయితీలో పారిశుధ్య పనులలో తనదైన శైలిలో గ్రామ ప్రజలకు సేవలు అందించి తన విద్యుక్తధర్మాన్ని చాటుకున్న ఉల్లంగుంట మోహనరావు అభినందనీయులని గ్రామ సర్పంచ్ దారా రవికిరణమయి చన్నయ్య అన్నారు. పంచాయతీలో 32 సంవత్సరాలు పాటు పారిశుద్ధ్య పనులలో సేవలు అందించి గురువారం ఉద్యోగ విరమణ చేసిన నేపథ్యంలో మోహనరావు ను పంచాయతీ పాలకవర్గం అధికారులు,ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బుర్లె రామప్రసాద్, కార్యదర్శి కోట శ్రీనివాసరావు,వార్డుసభ్యులు, సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి
**- మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**



కనిగిరి, మేజర్‌న్యూస్: చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. గురువారం స్థానిక కాశిరెడ్డి గిరిజన కాలనీలో వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్, కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నెల 3, 4, 5 తేదీల్లో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పోలియో రహిత సమాజం మన ధ్యేయం, నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ముందుగా అవగాహన ర్యాలీలు ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కలిగిస్తున్న ప్రభుత్వ అధికారులను, స్వచ్ఛంద సంస్థలను అభినదించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి నర్సా రెడ్డి, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి.ఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, ఎ.ఎన్.ఎం లక్ష్మి, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవత నాంచారమ్మ తల్లి గుడికి 5 లక్షలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే అన్నం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: దమ్మన్న వారిపాలెం గ్రామంలోని గ్రామ దేవత శ్రీ నాంచారమ్మ తల్లి గుడి పునర్నిర్మాణంలో భాగంగా భూమి ,శంకుస్థాపన పూజలలో మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పాల్గొన్నారు. శ్రీ నాంచారమ్మ తల్లి గుడి నిర్మాణానికి తన వంతుగా ఐదు లక్షల రూపాయలు విరాళాన్ని అందించారు. ఆధ్యాత్మికంగా గుడి నిర్మాణాలకు తన వంతు సాయం అందిస్తామన్నారు.గ్రామ మాజీ సర్పంచ్ మడసాని మునసయ్య లక్ష ,ఇమడబత్తుని వెంకటేశ్వరరావు లక్ష ,అల్లపర్తి శ్రీనివాసరావు 50 వేలు ,ఇమడబత్తుని శ్రీనివాసరావు 50 వేలు ,మడసాని కిషోర్ 50 వేలు ,హనుమంతరావు 50 వేలు ,మడసాని సాంబశివరావు 50 వేలు రూపాయిలు ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మడసాని వెంకయ్య ,సాంబశివరావు ,మడసాని శివ నాగేశ్వరావు ,ఇమడబత్తుని నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## షాదిఖాన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అన్నా




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కంభం బస్టాండ్ సెంటర్లో రూ.2 కోట్ల నిధులతో నిర్మిస్తున్న షాదిఖానా పనులను పరిశీలించేందుకు వచ్చిన మార్కాపురం నియోజక వర్గ వైసిపి ఇంచార్జీ, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు శాలువ కప్పి సన్మానించిన వైసిపి రాష్ట్ర సెక్రటరి, ఏఎంసి చైర్మన్ డాక్టర్ మీర్జా షంషిర్ అలీ భేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ,వైసిపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్, మైనార్టీ నాయకులు డాక్టర్ సయ్యద్ మక్బూల్ బాషా, వైసిపి నాయకులు పిఎల్‌పి యాదవ్, కౌన్సిలర్ ఎం.సిరాజ్ భేగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల గురించి ఎమ్మెల్యే అన్నాకు కాంట్రాక్టర్ భీమవరం వెంకటేశ్వర రెడ్డి మ్యాప్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పోలయ్య టిడిపిలో చేరిక



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహ రెడ్డి పట్ల ఆకర్షితులై హనుమంతునిపాడు మండలం,గాయంవారిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వైసీపీ నాయకుడు మేకల పోలయ్య యాదవ్ నీలకంఠాపురం గ్రామానికి చెందిన కాటినేని అంకయ్య యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గాయంవారి పల్లి తెలుగుదేశం నాయకులు బెల్లంకొండ నాగూరు నాలి గంగాధర్, దాసరిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కాటేపల్లి చిన్న ఆవులయ్య అధ్యక్షతన వీరు వైసీపీ పార్టీని వీడి గురువారం డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము బ్రహ్మారెడ్డి, సుంకిశాల కృపయా, సుంకి శాలరీగన్, వంద్రా శ్రీను, తదితర తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## బాబుతోనే అన్ని వర్గాలు సంక్షేమం
**- కంబాలదిన్నెలో ఇంటింటా ప్రచారంలో మన్నం రమణయ్య**



పామూరు, మేజర్‌న్యూస్: చంద్రబాబుతోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని, టిడిపిని గెలిపించి మళ్లీ ఆయన్నే ముఖ్యమంత్రి చేయడానికి కృషి చేయాలని తెలుగు రైతు మండల అధ్యక్షులు మన్నం రమణయ్య అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు గురువారం మండలంలోని కంబాలదిన్నే గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మన్నం రమణయ్య ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల శ్రీనివాసులు, కొమ్మలపాటి మదన్, పిచ్చాల నారాయణరెడ్డి, గోళ్ళ కొండలు, సుంచు మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడు గంటాను కలిసిన దద్దాల

- తన గెలుపునకు కృషి చెయ్యి
- నీకు రుణపడి ఉంటా
- స్నేహితుడు ప్రముఖ రియల్టర్ గంటా రమణయ్యను కలిసిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్





పామూరు, మేజర్‌న్యూస్: రియల్ ఎస్టేట్ రంగంలో గత కొన్ని సంవత్సరాల నుంచి పరిచయం ఏర్పడి ఆ పరిచయమే స్నేహితులుగా కొనసాగిన వైకాపా మండల నాయకులు ప్రముఖ రియల్టర్ గంటా రమణయ్యను వైకాపా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ కలిశారు. గురువారం మండలంలోని వగ్గంపల్లి గ్రామంలోని గంటా క్యాంపు కార్యాలయంలో గంటా రమణయ్యను స్నేహితుడు దద్దాల మర్యాదగా పూర్వకంగా కలిశారు. పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం తనకు తనకు అవకాశం కల్పించారని తన గెలుపుకు కృషి చేసి గెలిపించాలని గంటాను అభ్యర్థించారు. వ్యాపార రంగంలో మీరు నాకు అందించే సేవలు మరువలేనివి అదే విధంగా రానున్న శాసనసభ ఎన్నికలలో తన గెలుపునకు కృషి చేయాలని నీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని గంటా రమణయ్యను దద్దాల నారాయణ కోరారు.అనంతరం గంటా రమణయ్య దద్దాల నారాయణ యాదవ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, పువ్వాడి రాంబాబు, జొన్నలగడ్డ గోవిందయ్య, నాయబ్ రసూల్, కోడూరు రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు సాయం అందించిన వేగేశన



కర్లపాలెం,మేజర్‌న్యూస్. కర్లపాలెం మండలం కర్లపాలెం పంచాయతీలోని లంక కాల్వకట్టకు చెందిన గోశాని సాంబయ్య గృహం ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి పూర్తిగా కాలిపోయింది. తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ స్పందించి భాధితునికి 10 వేలు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి ,మాజీ ఎంపీటీసీ కట్టా సుజాత ,మాజీ సర్పంచ్ బొద్దుకురి విజయ ,సయ్యద్ రఫీ ,పఠాన్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు

## కృష్ణారెడ్డిని పరామర్శించిన నరేంద్ర వర్మ




కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని పెద్దపులుగువారి పాలెం గ్రామానికి చెందిన అక్కల కృష్ణారెడ్డి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురి అయి ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకొంటున్నారు.బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆయనను పరామర్శించి అధైర్య పడవద్దని తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి ,తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గుజరాత్ ముఖ్యమంత్రిని కలిసిన రహంతుల్లా



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత డాక్టరేట్ అవార్డుల గ్రహీత అందరితో కలివిడిగా ఉండే వ్యక్తిత్వం గల మనిషి అయిన షేక్ రహంతుల్లా గురువారం అహ్మదాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గతంలో పలు ఉన్నతమైన అవార్డులు అందుకున్న షేక్ రహంతుల్లాను గుజరాత్ ముఖ్యమంత్రి అభినందించారు.ముందు ముందు మరెన్నో అవార్డులు తెచ్చుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## సైన్స్ ప్రాజెక్టుల విజేతలకు బహుమతి ప్రధానం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఇటీవల జరిగిన సైన్స్ ప్రాజెక్ట్ కాంపిటేషన్లో విజేతలకు బహుమతులను గురువారం అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు మాట్లాడుతూ ప్రపంచ సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ప్రాజెక్ట్ కాంపిటీషన్లో విద్యార్థులు గీతాన్ను, నిహారిక,జోష్మిక,రోషన్,హర్ష లు విజేతలు అయినట్లు ఆయన తెలిపారు.విద్యార్థులలో నిమిడీ కృతమైన నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడతాయని వెంకట్రావు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణి పార్థసారథి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పశువుల సంతను ప్రారంభించిన మంత్రి నాగార్జున



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రాంగణం నందు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున గురువారం పశువుల సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులకు ఇక్కడ పశువులను అమ్మకం, కొనుగోలు చేసుకునేందుకు వీలుగా ఈ సంత ఉపయోగ పడుతుంది అనే ఉద్దేశంతో తిరిగి ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ మారెళ్ళ బంగారు బాబు, జిల్లా మార్కెటింగ్ ఏడి కే. ఉపేంద్ర కుమార్, మండల వైసిపి అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, జె.సి.ఎస్ ఇంచార్జ్ దుంపా యలమందా రెడ్డి, ఎన్జీ పాడు మండల పార్టీ అధ్యక్షుడు పోలవరపు శ్రీమన్నారాయణ, యాదాల. అశోక్ బాబు, నర్రా సురేష్ బాబు, పులిచర్ల పరందామ రెడ్డి, కొలకలూరి విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ కార్యాలయం సెక్రటరీ పి.ధనమ్మ, సూపర్ వైజర్ పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కనిగిరిలో ఏపీటీఎఫ్ ధర్నా



కనిగిరి, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో అరాచక వైసీపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో కనిగిరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట 6 మండలాల ఏపిటిఎఫ్ కార్యకర్తల ధర్నాలో మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ సంధర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పూజించబడే ఉపాధ్యాయులను ఇబ్బంది పెడుతున్న సైకో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కోరారు. టీడీపి అధికారంలోకి వస్తే ఉపాధ్యాయుల సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఏపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే శ్రీకారం చుట్టాలని లేదంటే తీవ్ర ఉద్యమం తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ఎన్ని ఉద్యమాలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదని దాని వలన ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నా రని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి జోన్‌లోని ఆరు మండలాల ఏపిటిఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, బివిఎస్. ప్రసాద్, మచ్చప్రసాద్, ఏ.హజరత్ రెడ్డి, దండే శ్రీనివాసులు, యన్.రమేష్ బాబు, జెఎస్ ఆనంద్ బాబు, కే.రామ్మోహన్, కెవి సుబ్బయ్య, జీ.రామకృష్ణ, హరిబాబు, వహీద్, చిన్న నారాయణ, ఖాజా మస్తాన్, టీడీపి పట్టణ, యువత అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# నూతన సహకార కేంద్ర బ్యాంక్ శాఖ ప్రారంభం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులో దిప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం బ్యాంకు, నూతన శాఖను ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ వైఎం ప్రసాద్ రెడ్డి, ముఖ్య కార్యనిర్వహణాధికారి, కోటిరెడ్డి, జిల్లా బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాల గురవయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ప్రసాద్ రెడ్డి, కోటిరెడ్డి, డైరెక్టర్ ఎం.బాల గురవయ్యలు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతు సోదరులకు సహకార బ్యాంక్‌లు చేదోడు వాదోడుగా ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. 20 సంవత్సరాల నుండి జిల్లాలో కొత్తగా నూతన శాఖలు ఏర్పాటు చేయలేదని అన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వ హయాంలో నూతనంగా 6 శాఖలకు అనుమతి లభించింది అన్నారు. అందులో మొదటి నూతన శాఖగా తర్లు పాడులో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ బ్యాంకులో కూడా ఇతర బ్యాంకులలో మాదిరిగానే రైతులకు ఎలాంటి అవకాశాలు ఉన్నాయో వారితో సమానంగా వినియోగదాలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. తర్లుపాడులో బ్రాంచ్ ఏర్పడడం వలన మండలంలోని రైతు సోదరులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రైతులకు వ్యవసాయ రుణాలుతో పాటు, గోల్డ్ లోన్లు ఇచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. సహకార బ్యాంకులో డిపా జిట్ చేసిన వారికి అధిక వడ్డీలు లభిస్తాయి అన్నారు. రాష్ట్రం లో అధిక శాతం సహకార బ్యాంకులపై వినియోగదా రులు మొగ్గు చూపుతున్నారన్నారు. ఈ అవకాశాలన్నింటిని ప్రజల సద్వినియోగం చేసుకొని బ్యాంకును అభివృద్ధి పథంలో నడపాలని వారు సమావేశంలో పిలుపునిచ్చారు ఈ కార్యక్ర మంలో సహకార బ్యాంక్ మేనేజర్ వాడేల కృష్ణ ప్రసాద్ తర్లు పాడు మండల పిఎసిఎస్ చైర్ పర్సన్ యక్కం టీ.రామిరెడ్డి,జడ్పిటిసి సభ్యురాలు వెన్న ఇందిరా, డైరెక్టర్లు వెన్న సత్య నారాయణ రెడ్డి, పోటు గురువయ్య, మార్కాపురం బ్రాంచ్ పిఎసిఎస్ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అసమర్థ పాలన కూల్చి చంద్రన్న సువర్ణ పాలన తెచ్చుకుందాం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని జనసేన, తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి అయిన టిడిపి శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ను మరలా గెలిపించేందుకు తెలుగు తమ్ముళ్లు నడుంబికించారు. రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా మండలంలోని ముమ్మరంగా టిడిపి జనసేన నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం మండలంలోని గరువుపాలెం పంచాయితీ పరిధిలోనే ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము ఆధ్వర్యంలో బాబు షూరిటీ -భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి సభ్యులు టిడిపి నాయకులు నర్రా సుబ్బయ్య పాల్గొని టిడిపి జనసేన ఉమ్మడి మెన్ఫెస్ట్ లోని సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి ఓటర్లకు వివరించారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకే ఓటు వేసి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ని మన నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా అనగానిసత్యప్రసాదను గెలిపించుకుందామని చెప్పారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మన అనగానికే సాధ్యమని అలాగే రాష్ట్రంలో పరిశ్రమలు, యువతకు ఉద్యోగాలు, రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు వైసిపి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందన్నారు. బెదిరింపులు, దౌర్జన్యాలతో రాష్ట్రంలో అశాంతత నెలకొల్పిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే ఓటుతోబుద్ధి చెబుతారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా గరువుపాలెంలోనే వైసీపీ పార్టీకి చెందిన కొలసాని అనిల్ కుమార్ భార్య ఇరువురు వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీలో చేరారు వారికి సుబ్బయ్య, వెంకట్ యాదవ్ కొలసాని రాము నాయకులు కలిసి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట యాదవ్, ఎల్లయ్య, ఆకాశం వెంకటేశ్వరరావు, రబ్బాని, జిలాని, బొర్ర స్వామిశంకర్రావు, డి వి ఆర్, టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,పాల్గొన్నారు.

# కోనాపై నిరూపణ లేని ఆరోపణలు చేస్తే ఊరుకోము




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం రథం బజార్ సెంటర్ లోగల వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశం లో బాపట్ల వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు మాట్లాడుతూ కోన రఘుపతి పై అవాకులు చవాకులు వేస్తూ,తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. మేము రోడ్డు విస్తరణ లో తీసిన మట్టిని రైతు దగ్గర తీసుకున్న స్థలంలో వేస్తున్నాం. పాండురంగాపురం నీ యాచరీలో చాలా మట్టిని తోలుకు న్నావు. ఆ విషయంలో చాలా మందిని మేనేజ్ చేశావు. అటువంటి నువ్వా మా మీద ఆరోపణలు చేసేది? నీవు ఎస్సీ భూములను తీసుకొని కబ్జా చేశారు. వైసీపీ వారు గంజాయి అమ్మటం లేదు. మీ కంపెనీ కంటైనర్ లో తెప్పించి నీవే అమ్ముచున్నావు అని మేము కూడా చెప్పగలం. ఆధారాలు లేకుండా ఈసారి మాట్లాడితే చర్యలు తీసుకుంటాం అన్నారు. వైసిపి మరో ముఖ్య నాయకులు అయిన ఆదే రాజా మాట్లాడుతూ బాపట్లను గంజాయి హబ్బుగా చేశామని, ప్రజలందరూ గంజాయి తీసుకునే వారని, వారి మీద మీరు నింద వేయటానికి నీకు మనసు ఎలా వచ్చిందని అన్నారు. డివైడర్స్ మార్చే విషయంలో, రోడ్డు మార్జిన్ తీసే విషయంలో మేము ఎవరి దగ్గరైనా లంచం తీసుకున్నట్టుగా నిరూపించే ఆధారాలు మీ దగ్గర ఉన్నాయా? నీకు దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. మరో వైసీపీ ముఖ్య నాయకులు సీకే నాయుడు మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యే మీద నింద వేసేటప్పుడు సాక్షాలు తీసుకొని రాజ్యాంగబద్ధంగా ఆరోపించాలని అన్నారు. కోన డబ్బులు కోసమే రాజకీయాల్లోకి వచ్చారని మీరు అనుకుంటున్నారా? మాజీ గవర్నర్ కోన ప్రభాకర్ రాజకీయ సేవ మీకు తెలియదా? సత్యం రామలింగరాజు ఇచ్చిన బినామీ 500 కోట్లు నీవు ఇవ్వకుండా మోసం చేసి, ఆ డబ్బులతో అక్రమంగా వ్యాపారం చేసి కోట్లకు కోట్లు గడించావు. అటువంటి నీవు మాపై రుజువు లేని నిందారోపణలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాం జాగ్రత్త అని హెచ్చరించారు.

## మౌక్యా క్రికెట్ అకాడమీ ప్రారంభం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్ణమిట్ట పరిధిలో గల అమరావతి నగర్‌లో ఏర్పాటు చేసిన మౌక్యా క్రికెట్ అకాడమిని గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి మేరుగు నాగార్జున, మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని. శ్రీనివాస్ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిలు ప్రారంభించారు. మౌక్యా నిర్వాహకులు ఆవుల వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 39 వ డివిజన్ కార్పొరేటర్ గోలి లక్ష్మి, తిరుపతరావు, మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, బాలినేని ప్రణీత్ రెడ్డి, అద్దంకి సమన్వయకర్త అస్సిరెడ్డి, వైసీపీ నాయకులు కత్తినేని శ్రీనివాసరెడ్డి, ఎన్.ఈశ్వరరావు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరులో గురువారం స్ప్రింగ్ బోర్డు పాఠశాల 8వ తరగతి విద్యార్థులు ద్రాతృత్వం చాటుకున్నారు. గిద్దలూరు పట్టణంలోని మానసిక వికలాంగుల పాఠశాలలో మానసిక వికలాంగులకు స్ప్రింగ్ బోర్డ్ పాఠశాల విద్యార్థులు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. అనంతరం మానసిక వికలాంగులతో విద్యార్థులు కాసేపు గడిపారు. ఇలా మానసిక వికలాంగులతో గడపటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన వైసీపీ నాయకులు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తాడివారి పల్లెకు చెందిన మరియమ్మ ఆనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని ఎంపీపీ భూలక్ష్మి రామ సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు అందించిన రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ జాన్ రత్నం, వైస్ సర్పంచ్ జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దినకర్మలో బి.ఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో టిడిపి నేత నల్లమోతు శ్రీనివాస రావు చిన్నాన్న బొడ్డపాటి నారాయణ పెద్ద కర్మ కార్యక్రమంలో గురువారం సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొని నారాయణ చిత్రపటానికి పూలమాలనేసి ఘన నివాళులర్పించారు. వీరి వెంట మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ సర్పంచ్ నలమోతు శ్రీనివాసరావు, టిడిపి మాజీ అధ్యక్షులు నలమోతు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయిద్దాం - పోలియోను పారద్రోలుదాం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఉన్నచింతల సబ్ సెంటర్ వైద్య బృందం డాక్టర్ ప్రశాంతి డాక్టర్ అగ్నికల ఆధ్వర్యంలో పోలియో నిర్మూలిద్దాం నిండు జీవితానికి రెండే చుక్కలు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయిద్దాం పోలియోని పారద్రోలుదాం అంటూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం దోర్నాల బస్టాండ్ ప్రాంతం నందు మానవహారంగా ఏర్పాటై ప్రజలకు అవగాహన కల్పించారు డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 31 621 జనాభా, 74 38 గృహ సముదాయాలు కలిగిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3631 జీరో టు ఫైవ్ పిల్లలను గుర్తించడం జరిగిందని అదేవిధంగా 23 బూతులు ఏర్పాటు చేసి ఒక ట్రాన్సిస్టర్ పాయింట్ మరియు మొబైల్ వ్యాను ద్వారా పోలియో చుక్కలు వేయటానికి సిబ్బందిని నియమించటం జరిగిందని ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పిలు అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు అలాగే ఆశ వర్కర్లు, బూతులలో వారి వారి విధులు నిర్వహిస్తారని అలాగే రూట్ ఆఫీసర్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని తెలియజేస్తూ పోలియో నిర్మూలనకు సిబ్బంది, ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం హైస్కూల్లో సిహెచ్ఓ మంత్ర నాయక్ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పీహెచ్సీ వైద్యాధికారులు మూడవ తారీకు జరగనున్న పోలియో కార్యక్రమాన్ని నిర్వహించుటకు బూతుల వారీగా వారి వారి విధులు నిర్వర్తించుటకు తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ మొదటి రోజే సాధ్యమైనంతవరకు 100 శాతం పోలియో చుక్కలను వేసే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. వివిఎం వాడ కం, ఐదు సంవత్సరాలు లోపు పిల్లలకు హోలీయో చుక్కలు వేయటంలో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మంత్రు నాయక్, సత్యనారాయణ రెడ్డి, సిబ్బంది తదితరులు హాజరైనారు.

# పారిశుద్ధ్యం, వీధి దీపాల సమస్యలకు అధిక ప్రాధాన్యం

## - నూతన కమిషనర్ సత్యనారాయణ




అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పురపాలక సంఘ పరిధిలో పారిశుధ్య, వీధి దీపాల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని నూతన కమిషనర్ సత్యనారాయణ అన్నారు. అద్దంకి పురపాలక కమిషనర్ గా ఆయన బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న అబ్దుల్ రషీద్ వెంకటగిరి పురపాలక సంఘానికి బదిలీ కాగా, కాకినాడ నగరపాలక సంస్థ పరిపాలన అధికారిగా ఉన్న సత్యనారాయణ అద్దంకి బదిలీ అయ్యారు. బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్ ను మేనేజర్ శ్రీదేవి, ఏఈ మరియదాసు, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, తదితరులు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం చైర్ పర్సన్ ఇస్తేరమ్మను నూతన కమిషనర్ సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## నేడు ఎమ్మెల్యే గొట్టిపాటి పర్యటన వివరాలు

అద్దంకి, మేజర్ న్యూస్: స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం నియోజక వర్గంలోని పలు గ్రామాలలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకి కొరిసపాడు మండలం పి గుడిపాడు, 10:30 కు తమ్మవరం ,11 గంటలకు అనమనమూరు, 11:30 కి అద్దంకి మండలం చెరువు కొమ్ముపాలెం గ్రామంలోనూ పర్యటించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బల్లికురవ మండలం రామాంజనేయ పురం, 12:30 సూరేపల్లి, ఒంటిగంటకు నక్క బొక్కల పాడు గ్రామాలలో పర్యటిస్తారని క్యాంపు కార్యాలయ ప్రతినిధి తెలియజేశారు.

# రాష్ట్ర అభివృద్ధి టిడిపి, జనసేన ప్రభుత్వం ద్వారానే సాధ్యం

- తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది
- రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకం
- అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



పంగులూరు, మేజర్ న్యూస్: రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమైనవి అని, టిడిపి జనసేన కార్యకర్తలు సైనికుని లా పనిచేసి వైసిపి ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ముప్పవరం లోని మండల పార్టీ కార్యాలయంలోని జనసేన పార్టీ శ్రేణులతో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ గురువారం సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జనసేన ప్రభుత్వం తోనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని గ్రామాల్లోని తెదేపా జనసేన నేతలందరూ సమన్వయంగా ముందుకు వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తీసుకువెళ్లాలని వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం -జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిన్న తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని,రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని టిడిపి జనసేన చేతులు కలిపితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమని అన్నారు. సభ విజయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల విజయపు జెండా ఖాయమైందన్నారు. కొత్త ప్రభుత్వంలో ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ఎలా ముందుకు తీసుకువెళ్లాలనే అంశంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సభ ద్వారా స్పష్టం చేశారని తెలిపారు.ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇది అని, జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసం లోకి తీసుకెళ్లారని రాష్ట్ర పునర్ నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఓటమి భయంతో అనేక రకాల కుట్రలకు తెరలేపిందని, పొత్తును విఫలం చేసి, జనసేన- టీడీపీలు అనైక్యంగా ఉంటే విజయం సాధించవచ్చని భ్రమలో ఉన్నారని అది సాధ్యపడదని స్పష్టం చేశారు.కూటమి విజయం చేరువలోనే ఉందని, దీన్ని అందుకోవడానికి జనసేన-టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న 50 రోజులు ప్రతి రోజూ ఉమ్మడి ఎజెండాను ప్రజల్లో తీసుకునివెళ్లి ప్రజా మద్దతు కూడగట్టాలని, భారీ మెజారిటీయే లక్ష్యంగా ముందుకు వెళ్ళాలని శ్రేణులకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు.

# జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

## - వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ యే లక్ష్యం - అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



పంగులూరు , మేజర్ న్యూస్: కార్యకర్తలంతా కష్టపడి పనిచేసి జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడదామని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ముప్పవరం మండల పార్టీ కార్యాలయంలో బూధవాడ, కోట పాడు, కొప్పెరపాడు,రేణింగవరం కశ్యాపురం గ్రామాల నేతలతో విడి విడిగా సమావేశమయ్యారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇవాళ రాష్ట్రంలో సైకో పాలన ఉందన్నారు. ఏరాష్ట్రంలోనైనా, ఏ ముఖ్యమంత్రినైనా సైకో అంటున్నారా? ప్రజావేదిక కూల్చివేత ద్వారా విధ్వంసంతో పరిపాలన ప్రారంభించాడు అన్నారు.ఇదే జగన్ నిజమైన నైజం అన్నారు. అలాగే బూత్, క్లస్టర్, యూనిట్లలలో బాగా పనిచేసిన వారికి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు,80సంవత్సరాలు పైబడిన వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని. 80 సంవత్సరాలు పైబడిన వారు ఎందరు ఉన్నారో గుర్తించి వారితో ఓటు వేయించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని,కొంతమంది ఓటర్లు ఉపాధి నిమిత్తం బయటకు వెళ్లి ఉండటం జరిగిందని వారి ఓట్లు ఉన్నాయా, తొలగించారా, దొంగఓట్లు చేర్చారా అన్నది నేతలు ఎప్పటికప్పుడు పరిశీలిం చాలని సూచించారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు తీసుకురావడంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉండేదని. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏపీని గంజాయి, డ్రగ్స్, కల్తీ లిక్కర్ మాఫియా, శాండ్ మాఫియా, మహిళలపై అఘాయిత్యాలు, రైతుల ఆత్మ హత్యల్లో నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లారన్నారు,రాష్ట్ర ప్రజలకు తాత్కాలిక పథకాలను ఇచ్చి, దీర్ఘ కాలిక ప్రయోజనాలను దూరం చేస్తున్న మోసకారి ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని, రాబోయేది వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, కరి వెంకట సుబ్బారావు, బాలిన రామ సుబ్బారావు, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## నేడు బుర్రా పరిచయ కార్యక్రమం

కందుకూరు, మేజర్న్యూస్: వైకాపా కందుకూరు నియోజకవర్గం సమన్వయకర్త ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్యాదవ్ పరిచయ కార్యక్రమం నేడు ఉదయం 9.30గంటలకు పట్టణంలో ఆర్అండ్బి అతిధిగృహంలో నిర్వహించనున్నట్లు వైకాపా పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ తెలిపారు. బుర్ర మధుసూదన్ యాదవ్ నియోజవకర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం జరుగుతుందని కావున జిల్లా నాయకులు, వార్డు నాయకులు, సచివాల కన్వీనర్లు, గృహసారధులు, కార్యకర్తలు అందరూ పాల్గొనవలసిందిగా కోరారు.

## ఇంటింట ప్రచారం నిర్వహించిన ఇంటూరి సౌజన్య

కందుకూరు, మేజర్న్యూస్: రాష్ట్ర అభివృద్ధి కోసం రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశంపార్టీ కందుకూరు నియోజవకర్గం ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు పలకాలని ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ఇంటింట ప్రచారం నిర్వహించారు. గురువారం పట్టణంలోని 9వ వార్డు రెవెన్యూ కాలనీలో నియోజకవర్గ పరిశీలకురాలు కే కుసుమ కుమారి, మహిళా కమిటీ సభ్యులతో కలసి సౌజన్య ప్రచారం చేపట్టారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలలో ఒక్కొక్క దాని గురించి పూర్తిగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, పట్టణ మహిళా కమిటీ నాయకులు, రాష్ట్ర, పట్టణ కమిటీల అనుబంధ సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.




## వైభవంగా శ్రీస్కంధపురి జనార్ధనస్వామి రాజగోపుర కలశ, ధ్వజస్థంభం ప్రతిష్ట కార్యక్రమం

### - పాల్గొన్న ఎమ్మెల్యేలు మహీధర్రెడ్డి, బుర్రా మధుసూధన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కందుకూరు, మేజర్న్యూస్: పట్టణంలోని శ్రీస్కంధపురి జనార్ధనస్వామి దేవస్థానంలో నూతన రాజగోపురం కలశప్రతిష్ట, ధ్వజస్థంభము





పున:ప్రతిష్టకార్యక్రమం అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధం రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, వైకాపా కందుకూరు నియోజకవర్గం సమన్వయ కర్త, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామి వారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. కలశ, ధ్వజస్థంబం పున:ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా పట్టణంలోని ప్రజలు భారీగా తరలివచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కొండపి నూతన ఏస్. ఐ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణబాజీ

కొండపి, మేజర్ న్యూస్ : కొండపి నూతన ఏస్. ఐ గా ఎం. కృష్ణబాజీ బాధ్యత లు స్వీకరించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన




బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర్భంగా కొండపి సీ. ఐ పాండురంగరావు ని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణబాజీ ఒంగోలు 2 టౌన్ నుంచి బదిలీ పై కొండపి వచ్చారు. ఆయన స్థానం లో గతం లో పని చేసిన నాగరాజు ముండ్లమూరు కు బదిలీ అయిన విషయం విదితమే.

## వైఎస్సార్ సీపీకి రాజీనామా చేసిన మండల కన్వీనర్ యర్రం శ్రీనివాసరెడ్డి

### - ఎమ్మెల్యే రవికుమార్ ను కలిసిన యర్రం



పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ యర్రం శ్రీనివాసరెడ్డి పార్టీ పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణకు పంపి మీడియాకు తెలిపారు. తన వ్యక్తిగత కారణాలతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఎర్రం శ్రీనివాసరెడ్డి తెలిపారు . స్థానిక ఎన్నికల్లో తన వ్యూహంతో అత్యధిక సంఖ్యలో ఎంపిటీసీలు, సర్పంచులు ఏకగ్రీవం అయ్యేలా చేశారు. వైసిపి పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు యర్రం శ్రీనివాసరెడ్డి . అనంతరం చిలకలూరిపేట లోని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ గృహానికి వెళ్లి మర్యాదగా కలిశారు. ఎమ్మెల్యే రవికుమార్ యర్రం శ్రీనివాస్ రెడ్డిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ వైసీపీ పాలనతో అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయి అని జగన్ పాలనలో నలిగిపోతున్న ప్రజలకు న్యాయం జరిగేలా చేయాలన్నారు. జగన్ రెడ్డి తన అసమర్ధ, స్వార్థపూరిత విధానాలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దెబ్బతీశారని అన్నారు. అందరూ ఐకమత్యంతో పనిచేసి సైకో ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు తదితరులున్నారు.

## కందుకూరులో వైకాపా గెలుపు లక్ష్యంగా పనిచేద్దాం: బుర్రా



కందుకూరు, మేజర్న్యూస్: వైకాపా కందుకూరు నియోజకవర్గం నూతన సమన్వయకర్త ,కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్ పట్టణంలోని శ్రీఅంకమ్మతల్లిని దర్శించుకున్నారు. గురువారం ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరుకు రావడం జరిగిందన్నారు. తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి కందుకూరు సమన్వయకర్తగా నియమించారని తెలిపారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్రెడ్డి ఆశీస్సులతో ఇక్కడ పనిచేస్తామన్నారు. మహీధర్రెడ్డి తన పూర్వీకుల నుంచి తెలిసిన వ్యక్తి అని తాను కూడా 2014లో రెండేళ్లపాటు కందుకూరు నియోజకవర్గంలో సేవాకార్య క్రమాలను చేశామన్నారు. ఎమ్మెల్యే మహీధర్రెడ్డి,ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు ఆశీస్సులతోనే కందుకూరులో అడుగువేయాలని అనుకుంటున్నాము. తనకు అందరు సమానులే అని హెచ్చుతగ్గులు లేవని అందరిని కలుపుకొని పోయి వర్గాలకు తావులేకుండా వైకాపా కోసం గత 15సంవత్సరాలుగా పనిచేస్తున్న క్యాడర్ అందరిని దగ్గరకు తీసుకుంటామన్నారు. త్వరలో అన్ని మండలాల్లో పర్యటించి ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో ఎన్నికలకు పోతామన్నారు. జగనన్న అభిమానులు, వైఎస్సార్ అభిమానులు అందరు కందుకూరులోవైకాపా గెలుపు లక్ష్యంగా తనకు సహకరించి కందుకూరులో మరో సారి గెలుపు కోసం కృషిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణపార్టీ అధ్యక్షులు రఫీ, గంగిరెడ్డి,వి కోటేశ్వరరావు, చనమాలశ్రీధర్, మహిలలు,వైకాపా శ్రేణులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఈఆర్ వో,తహసీల్దార్

కొండపి, మేజర్ న్యూస్ : మండలం లోని పోలింగ్ కేంద్రాలను కొండపి తహసీల్దార్ కిరణ్ కుమార్ తో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరవకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండలం లో ని కె. ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ని పోలింగ్ కేంద్రాలను ఈ ఆర్వో గురువారం సిబ్బంది తో కలిసి పరిశీలించారు. కార్యక్రమం లో ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుసన్న కుమార్, పిఎంసీ చైర్మన్ రాఘవశర్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

కొండపి, మేజర్ న్యూస్ : ఆరుగాలం కష్టించి పండించిన రైతులకు వ్యాపారులు గిట్టుబాటు ధర కల్పించాలని పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యస్వంత్ కుమార్ పొగాకు వ్యాపారులకు సూచించారు.. స్థానిక పొగాకు వేలం కేంద్రం లో గురువారం పొగాకు అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి పొగాకుబోర్డు చైర్మన్ ముఖ్య అతిథి గా హజరయ్యారు. కార్యక్రమం లో పొగాకు బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్, వేలం నిర్వహణాధికారి సునీల్ కుమార్, బోర్డు మెంబెర్ బొడ్డపాటి బ్రహ్మయ్య, పోతుల నర్సింహారావు, మురళీబాబు, పొగాకు కంపెనీ ల ప్రతినిధులు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## హలో మాదిగ ఛలో అద్దంకిని విజయవంతం చేయాలి



వెలిగండ్ల, మేజర్న్యూస్: మందకృష్ణ మాదిగ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి జిల్లాల పర్యటనలో భాగంగా మార్చి రెండో తేదీ ప్రకాశం జిల్లా అద్దంకిలో జరుగు ఉమ్మడి ప్రకాశం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కనిగిరి నియోజకవర్గ ఇమ్మడిచెరువు గ్రామాల్లో వెలిగండ్ల మండల అధ్యక్షులు గూడూరు శేఖర్ మాదిగ కనిగిరి ఎమ్మార్పీఎస్ ఎమ్మెల్యే నాయకులు జేపీ రాజ్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రచారంలో భాగంగా గురువారం ఈ మండల ఈ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగినది. ఇమ్మడిచెరువు గ్రామస్తులు విశ్వరూప మహాసభకు దాదాపు 30 మంది దాకా ఈ గ్రామం నుంచి రావటం అదేవిధంగా అద్దంకిలో జరగబోయే సమావేశ సభకు భారీ సంఖ్యలో వస్తామని ఆ గ్రామస్తుల అనటం వారికి మందకృష్ణ మాదిగ ఉద్యమాభి వందనాలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జుటికే ఏసేపు జుట్టుకే మరియన్, జుటికే ఏలియా, సుందర్రావు, లాజర్ రాజు, ఆ గ్రామంలో ఉన్న మహిళలు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడాలి..



చీమకుర్తి, మేజర్న్యూస్ః రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని సంతనూతలపాడు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమర్ అన్నారు. మాట తప్పను... మడమ తిప్పను... ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అన్ని హామీలు విస్మరించారని ఆయన ధ్వజమెత్తారు. ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా మార్చారన్నారు. సామాన్యులకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం చీమకుర్తి పట్టణంలోని అంబేద్కర్నగర్, తూర్పు బజారులో పర్యటించారు. టిడిపి, జనసేన నాయకులతో కలసి ఇంటింటికి తిరిగి ఉమ్మడి అజెండాను ప్రజలకు వివరించారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే చంద్రబాబుకు ముఖ్యమంత్రిగా పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు భారీగా మహిళలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల తనిఖీ



చీమకుర్తి, మేజర్న్యూస్ః చీమకుర్తి మండలంలోని బూదవాడ, ఎల్లయ్యనగర్, అయ్యపరాజుపాలెం, మర్రిచెట్లపాలెం, చీమకుర్తి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గాప్రసాదు, తహశీల్దారు సురేష్తో కలసి సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలల్లో మౌళిక వసతుల కల్పనలో ఎలాంటి పొరపాట్లు జరగ కూడదని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, పోలీసులు తదితరులు ఉన్నారు.


## చీమకుర్తి ఎస్.ఐ.గా క్రిష్ణయ్య



చీమకుర్తి, మేజర్న్యూస్ః చీమకుర్తి పోలీస్ స్టేషన్కు ఎస్.ఐ.గా యు.వి.క్రిష్ణయ్య గురువారం విధులల్లో చేరారు. ముండ్లమూరు ఎస్.ఐ.పనిచేస్తున్న క్రిష్ణయ్య ఎన్నికల బదిలల్లో భాగంగా చీమకుర్తి పోలీస్ స్టేషన్కు ఎస్.ఐ.గా బదిలీపై వచ్చారు.


## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్న్యూస్: విద్యార్థులు ఇష్టపడి చదవాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు .స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి బాలికల జూనియర్ కళాశాలలో పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ కీలకమని ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు ప్రశాంతంగా రాయాలన్నారు. పరీక్షలలో ప్రతిభ కనబరచి కళాశాలకు ,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. కళాశాల క్రమశిక్షణకు మారుపేరని కళాశాలలో 7200 మంది విద్యార్థులు విద్యను అభ్యసించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.వెంకటరెడ్డి, కళాశాల వెల్నెస్ టీమ్ కౌన్సిలర్ ఉండేలా కొండారెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



పామూరు, మేజర్న్యూస్: ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం కృషి చేస్తానని ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ హాజీ గౌస్ అన్నారు. గురువారం గుంటూరులో జరిగిన ముస్లిం సంక్షేమ సంఘం సమావేశంలో పట్టణానికి చెందిన షేక్ హాజీ గౌస్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు షేక్ రఫీ, మిర్జా బాబు చేతుల మీద నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సంక్షేమ సంఘానికి వన్నె తీసుకొస్తానన్నారు.

## ఇంచార్జ్ హనిమిరెడ్డిని కలిసిన నూతన కమిషనర్



అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న ఎం సత్యనారాయణ వైఎస్ ఆర్సిపి అద్దంకి నియోజక వర్గం ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డిని గురువారం మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేసు పద్మేష్, నాయకులు లక్కెన బోయిన రవికుమార్, కన్నెబోయిన బాల వీరయ్య, తదితరులు ఉన్నారు.

## సర్వభూపాలుని అవతారంలో మువ్వగోపాలుడు భక్తులకు దర్శనం



తర్లుపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా గురువారం శ్రీవేణు గోపాలుడు గజవాహనముపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉభయ దాతలు పార్లపల్లి వెంకటేశ్వర ప్రసాద్ వీరి ధర్మపత్ని ఈశ్వరమ్మ, నీలకంఠేశ్వర రావు వీరి ధర్మపత్ని హేమలత, సుధాకర్ రావు వీరి ధర్మపత్ని పద్మావతి, మురళి వీరి ధర్మపత్ని అరుణ వారిచే ప్రత్యేక పూజలు అర్చకులు కారపూడి రమణ చార్యులు, కారంపూడి సాయి మోహన్ చే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికీ విశేష అలంకరణ కూనపులి రమణ శర్మ అలంకరించారు. అనంతరం తర్లుపాడు మాడ విధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు స్వామివారికి కాయాకర్పూరాలతో బ్రాహ్మరధం పట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆణువంశిక ధర్మ కర్త జవ్వాజి విజయ భాస్కర రావు, కొలగట్ల భాస్కర్ రెడ్డి, కుందురు చిన్న కాసిరెడ్డి వివిధ రకాల వాహన ఉభయ దాతలు పాల్గొన్నారు.

## హాజీ గౌస్కు నియామక పత్రం



పామూరు, మేజర్న్యూస్: పట్టణానికి చెందిన షేక్. హాజీ గౌస్కు గుంటూరులో జరిగిన ముస్లిం సంక్షేమ సంఘం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్. రఫీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్. మీర్జా బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా చేతుల మీదుగా ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులుగా షేక్ హాజీ గౌస్కు నియామక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్, నియోజకవర్గ అధ్యక్షులు షేక్ హుస్సేన్, షేక్ ఖాదర్ బాషా, సయ్యద్ అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## హలో మాదిగ ఛలో అద్దంకి కరపత్రాలు ఆవిష్కరణ



వెలిగండ్ల, మేజర్న్యూస్: మండల ఎమ్మార్వో ఎం.డానియల్ హలో మాదిగ ఛలో అద్దంకి సంబంధించిన కరపత్రికను కనిగిరి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు జేపీ రాజ్ మాదిగ వెలిగండ్ల మండల అధ్యక్షులు గూడూరు శేఖర్ మాదిగ కరపత్రికలో అందజేయడం జరిగినది. అదేవిధంగా ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ ఆ సభకు రాబోతున్నారు. ఆ సభకు వచ్చి సభలో విజయవంతం చేయాలని కోరడం జరిగినది వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా ఆ సభకు విజయవంతం చేయడంలో నా వంతు పాత్ర పోషిస్తానని ఆయన అనటం సంతోషకరమైన విషయం అని వారికి మందకృష్ణ మాదిగ తరపున ఉద్యమాభి వందనాలు తెలియజేశారు.

## కైలాస సత్యర్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ అధికారులతో సమావేశం

సంతనూతలపాడు, మేజర్న్యూస్: కైలాస్ సత్యర్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సార్డ్ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో సంతనూతలపాడు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సార్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బిరుదుల ప్రసాద్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.



కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా మండల సిడిపిఓ ఇవాంజలిన్ ఎంపీడీవో శ్రీహరి ఎంఈఓ వెంక రెడ్డి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మాట్లాడుతూ బాల్య వివాహరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి అందరూ తమ సాయి శక్తుల ప్రయత్నించాలని అధికారులకు సూచించారు. బాల్యవివాహాలు చేసిన వారికి ప్రోత్సహించిన వారికి జైలు శిక్ష, జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ నాగలక్ష్మి, ప్రతినిధులు బి.ప్రసాద్, శ్రీనివాసరావు, బాలకాశమ్మ, పంచాయతీ సెక్రటరీలు, మండల మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపి విజయం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి

### సూపర్ 6 పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టీడీపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో గురువారం టీడీపి నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ బూత్ ఇన్చార్జ్‌లు ఇప్పటి నుంచి యాక్టివ్‌గా పని చేయాలని తెలిపారు. ప్రతి ఓటరును కలసి సూపర్ 6 పథకాల గురుంచి ప్రచారం చేయాలని చెప్పారు. యూనిట్, క్లస్టర్ ఇన్చార్జ్, గ్రామ, వార్డు, మండల పార్టీ అధ్యక్షుడుతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటన సందర్భంగా బాబు సూపర్ సిక్స్ కార్యక్రమం 50శాతం అయ్యేవిధంగా చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ విజయం కోసం ఈ 50 రోజులు కష్టపడి పని చేయాలన్నారు. ఇప్పటి వరకు వెన్నంటి ఉండి పార్టీ కోసం కష్టపడిన మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు. సూపర్ 6 పథకాల కిట్లను బూత్ ఇంచార్జీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు,సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఎమ్.వెంకటరెడ్డి, బొమ్మనబోయిన వెంగయ్య, వేమూరి రామయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, మాజీ మండల పార్టీ అధక్షులు గాయం తిరుపతిరెడ్డి, షేక్ అబ్దుల్లా, సంధాని, తెలుగు మహిళలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సునీత డయాబెటిక్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ప్రజాప్రతినిధులు





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని అంజయ్య రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన డా. సునీత డయాబేట్స్, ఆర్థోపెడిక్ హాస్పిటల్ ప్రారంభో త్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ, దర్శి మాజీ శాసన సభ్యులు బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, మేయర్ గంగాడ సుజాత, యువ నాయకులు బాలినేని ప్రణీత్‌రెడ్డిలు పాల్గొన్నారు. హాస్పటిల్‌లో వివిధ విభాగాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా వేణు గోపాల్, డా సునీత, డా దీక్షిత, నాయకులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.





## నారా లోకేష్‌ను కలిసిన దాయినేని ధర్మ

### టూ వీలర్ కార్మికుల సమస్యలపై యూనియన్ సభ్యులు వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఏపీ టూవీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాయినేని ధర్మ కలిశారు. అసోసియేషన్ సభ్యులందరూ కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వినతి రూపంలో లోకేష్‌కు వివరించారు. ప్రధానంగా టూ వీలర్స్ మెకానిక్‌లు పడుతున్న ఇబ్బందులు, సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. క్షుణ్ణంగా పరిశీలించిన లోకేష్ అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నానని హామీ ఇచ్చారు. లోకేష్‌ను కలిసిన వారిలో దాయినేని ధర్మతో పాటు వ్యవస్థపక అధ్యక్షులు షేక్ అషీఫ్ ఆలీ, రాష్ట్ర ట్రెజరర్ షేక్ జబ్బర్, మంగళగిరి గౌరవ అధ్యక్షులు బేపనపల్లి వాసు, ప్రకాశం జిల్లా సెక్రటరీ ఎస్‌డి మగ్బుల్, మంగళగిరి మాజీ ప్రెసిండెట్ నాగరాజు ఉన్నారు.

**సమస్యలు ఇవే....**

1.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి టూ వీలర్ మెకానిక్‌కు కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇవ్వాలి.

2. రాష్ట్ర ప్రభుత్వం మన టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలి.

3. టూ వీలర్ వెల్ఫేర్ బోర్డ్ ద్వారానే ప్రభుత్వ గుర్తింపు కార్డు ఉన్న ప్రతి కార్మికునికి ప్రమాద భీమా వైద్య సాయం కొరకు మరియు సాధారణ, ప్రమాదవశాత్తు జరిగే మరణాలకు ఆయా కుటుంబాలకు ఆర్ధికంగా నిలదొక్కుకొనేందుకు సహాయం చేయాలి.

4.ఈవెల్ఫేర్ బోర్డ్ ద్వారా కార్మికులకు నేర్పించాలని, ఎలక్ట్రికల్ బైకులు, స్కూటర్ల మరమత్తులు చేయడం వంటివి నేర్పించడం తద్వారా నూతన తరానికి కూడా ఈ రంగంలో ఉపాది అవకాశాలు మెరుగు పరచేందుకు స్వతంత్రంగా ఆత్మగౌరవంతో జీవించేందుకు అవకాశం కల్పించాలి

5.కార్మికశాఖ ద్వారా గుర్తింపు పొందిన లైసెన్స్ కలిగిన ప్రతి టూ వీలర్ మెకానిక్ వృత్తి షాపు వారికి ప్రస్తుతం ఈ వృత్తిలో వచ్చిన ఆధునిక పనిముట్లు కొనుగోలు చేసుకొని మరింత మంది ఉపాది కల్పించేందుకు గాను ఏ విదమైన ష్యూరిటీ లేకుండా వడ్డీలేని కనీసం 3,00,000 (మూడు లక్షల రూపాయలు) ముద్రా రుణాలు మంజూరు చేయాలని తద్వారా ఆర్ధికంగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలని మనవి.

6.55 సంవత్సరాలు దాటిన అర్హులైన ప్రతి మెకానిక్కు ప్రభుత్వం తరుపున ప్రతినెల కనీసం రూ.5,000లు ఫెన్షన్ సౌకర్యం కల్పించాలి

7. ప్రతి జిల్లా హెడ్ క్వాటర్లో టూ వీలర్ మెకానిక్ యూనియన్ భవనం నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలి

## బిజేపిని ఆదరించండి....జగన్‌ను ఇంటికి పంపండి

### - రామ్‌నగర్‌లో బిజేపి 'ప్రజా పోరు యాత్ర'లో యోగయ్యయాదవ్ -





ఒంగోలు, మేజర్‌న్యూస్ : వచ్చే ఎన్నికల్లో బిజేపిని ఆదరించి, జగన్‌ను ఇంటికి పంపించాలని భారతీయ జనతా పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఒంగోలులో బిజేపి ప్రజా పోరు యాత్ర నిర్విరామకంగా కొనసాగుతోంది. గురువారం రాంనగర్ 1వ లైన్, డీమార్ట్ సెంటర్, పెళ్లూరులో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగ య్యయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గమనించి రాబోవు సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అధికారం కోల్పోతుందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు పార్టీని వీడి ఇతర పార్టీల్లో చేరుతున్నారని, దీన్ని బట్టి వైఎస్సార్సీపీ ఓటమి ఖాయమని చాలా స్పష్టంగా తెలుస్తుందన్నారు. ప్రాంతీయ పార్టీలంటేనే కుటుంబ పార్టీలు, వారసత్వ పార్టీలని ప్రజలు ఆలోచించి జాతీయ భావాలు కలిగి దేశ ప్రయోజనాలను ఎల్ల వేళలా కాపాడే పార్టీ గత 10 సంవత్సరాల నుండి దేశంలో అవినీతి రహిత ప్రభుత్వాన్ని అందిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపికి మద్దతుగా నిలవాలన్నారు. ఒంగోలులో కూడా రెండు పార్టీల నాయకుల మీద ప్రజలకు విశ్వాసం లేదని, మీరందరూ బిజెపికి మద్దతుగా నిలిస్తే ఒంగోలులో బిజెపి కాషాయ జండా రెప రెపలాడడం ఖాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగ్గెం శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివాజీయాదవ్, గుర్రం సత్యనారాయణ, మండల అధ్యక్షులు సంజీవ్ కుమార్ యాదవ్, ఐ. సీతారామయ్య, రాయపాటి అజయ్, దానిశెట్టి రాము, కాటా రాధాకృష్ణ మూర్తి, కొఠారి సుధాకర యాదవ్, మఠంపల్లి దుర్గేష్, విజయ్ మోడీ. ఐ.కోటేశ్వరి, టి.సత్యవతి, రాజేష్‌వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 మెయిన్స్‌కు1 :100 ఎంపిక చేయండి

### - ఎపిపియస్సికి డివైఎఫ్ఐ విజ్ఞప్తి -



ఒంగోలు, మేజర్‌న్యూస్: డివైఎఫ్ఐ జిల్లా కార్యవర్గ సమావేశం కొత్తపట్నంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కె వి పిచ్చయ్య అధ్యక్షతన ప్రారంభమైయ్యింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కెవిఫ్ బాబు మాట్లాడుతూ ఫిబ్రవరి 25న జరిగిన గ్రుప్ -2 ప్రిలిమినరీ పరీక్ష ప్రశ్నాపత్రం కఠినంగా ఉన్న దృష్ట్యా ప్రిలిమినరీ పరీక్ష నుండి మెయిన్స్‌కు 1:50కి బదులుగా 1:100 ఎంపిక చేయాలన్నారు. చాలా కాలం తర్వాత వచ్చిన గ్రుప్ 2 ప్రిలిమినరీ పరీక్షకు తగినంత సమయాన్ని ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. ప్రిలిమినరీ పరీక్షలో భారత సమాజం సిలబస్ కు పాఠ్యపుస్తకాలు అందుబాటులో లేవని, అదే సమయంలో ప్రిలిమినరీ పరీక్షలో మెంటల్‌ఎబిలిటి విభాగ ప్రశ్నలు కఠినంగా ఉండటం వల్ల సమయం సరిపోలేదని పేర్కొన్నారు. పై కారణాల దృష్ట్యా ప్రిలిమినరీ నుండి మెయిన్స్ కు 1:100 ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా ఈ జిల్లా కు ప్రకటించిన కనిగిరి నింజు, దొనకొండ పారిశ్రామిక అభివృద్ధి, నిర్మాణం ఆగిపోయిన దర్శి డ్రైవింగ్ స్కూల్, చీమకుర్తి శిల్పారామం ఒంగోలు యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీ సొంత భవనాలు,వాటి సంగతి ఈ పాలకులు మరచి పోయారాన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. నరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు పి. కిరణ్ తదితరులు పాల్గొన్నారు


## జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలు మరువలేనివి: ఎస్పీ

### పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్‌ను ఘన సన్మానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీసు శాఖలో చేరి దాదాపు 33 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు అమూల్యమైన సేవలు అందించి పోలీస్ ఉన్నతాధికారులు అభినందనలు పొందుతూ గురువారం పదవీ విరమణ పొందిన ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ భాషాను జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతో నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, సుదీర్ఘకాలం పాటు కేటాయించిన అన్ని విధులు చక్కగా నిర్వర్తించడం అభినందనీయమన్నారు. పదవి విరమణ అనంతర జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో, ఆనంద ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాక్షించారు. భవిష్యత్లో ఎటువంటి సహకారం అవసరమైనా పోలీసుశాఖ తప్పకుండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్) యస్.వి. శ్రీధర్‌రావు, డిఎస్పీలు రామచంద్ర, రామరాజు, అశోక్ వర్ధన్, బాల సుందరం, వి.శ్రీనివాసులు, సిహెచ్ శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, సీఐలు, ఆర్ఐ, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## నేరాలను నియంత్రించాలి

### పెండింగ్ కేసుల్లో పురోగతి పెంచాలి

### రానున్న ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

### జిల్లా నేర సమీక్షలో ఎస్పీ పరమేశ్వరరెడ్డి పోలీసు అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ :జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని పోలీస్ అధికారులను జిల్లా పరమేశ్వరరెడ్డి ఆదేశించారు. జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో గురువారం ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేకించి గ్రేవ్, గత ఎలక్షన్ సంబంధిత కేసులు, పలు రకాల షీట్స్, పి.డి యాక్టు, గుడ్ ట్రయల్ మానిటరింగ్ కేసులు ఇతర అంశాలను సమీక్షించి ఆయా కేసుల ప్రస్తుత స్థితిగతులు, పురోగతిపై ఆరా తీసి ఆ కేసుల ఛేదింపునకు దోహదపడే పలు మెలకువలు, సూచనలు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల దృష్ట్యా పోలీస్ అధికారులు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సమస్యాత్మక అతి సమస్యత్మక గ్రామాలను విరివిగా సందర్శించి అక్కడిలా, ఆర్డర్ సమస్యలపై దృష్టి సారించాలని, గ్రామాలకు వచ్చు పోవు అనుమానిత, కొత్త వ్యక్తుల ముందస్తు సమాచారం సేకరించాలని, ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలింగ్ కేంద్రాలను అధికారులు సందర్శించి, అక్కడ తగిన భద్రతా ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని, గత ఎన్నికలలో జరిగిన నేరాలను సమీక్షించి ఆయా ప్రాంతాల్లో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులను తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ ఫిర్యాదుల పట్ల జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని చట్ట పరిధిలో న్యాయం చేయాలని సూచించారు. జిల్లా ప్రశాంతత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అందరం కలిసి సమిష్టిగా సమర్ధవంతంగా విధులు నిర్వర్తిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్)యస్.వి శ్రీధర్‌రావు, డిఎస్పీలు రామ చంద్ర, రామరాజు, అశోక్‌వర్ధన్, బాల సుందరం, వి.శ్రీనివాసులు, సిహెచ్ శ్రీనివాస రావు, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, పోలీస్ లీగల్ అడ్వైసర్ వేణుగోపాల్, సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

### విక్రమ్ హైస్కూల్లో ఘనంగా 'సైన్స్ డే' వేడుకలు - అబ్బుర పరిచిన విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులు






ఒంగోలు, మేజర్‌న్యూస్: మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని విక్రమ్ హైస్కూల్ కరస్పాండెంట్ నరేంద్ర, డైరెక్టర్ ఎం. చిరంజీవిలు అన్నారు. నగరంలోని రామ్ నగర్ 8వ లైన్‌లో ఉన్న విక్రమ్ హైస్కూల్లో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్ సీవి రామన్ చిత్రపటానికి స్కూల్ కరస్పాండెంట్ నరేంద్ర, డైరెక్టర్ ఎం. చిరంజీవిలు పూల దండలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు తయారు చేసిన పలు ప్రాజెక్టులను తిలకించారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక కాలంలో ప్రతీ ఒక్కరూ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు. ఉన్నత ఆశయంతో సరికొత్త ఆలోచనలతో విద్యార్థులు టెక్నాలజీలో కొత్త పుంతలు తొక్కాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఎగ్జిబిషన్‌లో ఉంచిన వివిధ రకాల ప్రాజెక్టులను అందరిని ఆలోచింప చేశాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్ళు కావ్య, జ్యోతి, పర్వీన్, అనురాధ, రాధిక, మేరీ, కోటేశ్వరి, సిబ్బంది ఉన్నారు.

## విజయ్‌కుమార్‌కి శుభాకాంక్షలు తెలిపిన మద్దిరాలపాడు టిడిపి నాయకులు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : సంతనూతలపాడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బిఎన్ విజయ్ కుమార్‌ను చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం మిద్దిరాలపాడు గ్రామానికి చెందిన గుమ్మడి సాయిబాబా ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులు, వివిధ రంగాల్లో వ్యాపారవేత్తలు, విజయ్ కుమార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెప్పల శ్రీకాంత్, సిహెచ్ రమేష్, ఎన్. శ్రీనివాసులు, వి. నరేంద్ర, నెప్పల శివ తదితరులు ఉన్నారు.



## బ్రహోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల గోడ పత్రికను గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు ఆవిష్కరించారు. గురువారం మార్కాపురంలోని ఆయన స్వగృహంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం దర్మకర్త డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, మార్కండేశ్వర దేవస్థానం చైర్మన్ వాలిచర్ల కేశవరావు, ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, దర్మకర్తలు, అర్చకులు తేజ శర్మ, ఆంజనేయ శర్మ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

### ఏఐటీయుసి జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్‌డి సర్దార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలి .వేల సంఖ్యలో పేరుకుపోయిన పెండింగ్ క్లేయిమ్స్‌ను పరిష్కరించాలని, ఈ అంశాన్ని అన్ని రాజకీయ పార్టీల మేనిఫెస్టోల్లో చేర్చాలని ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్‌డి సర్దార్ డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలులో కర్నూలు రోడ్డు ప్లై ఓవర్ వద్ద భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యయం చేసి సుమారు 1200 కోట్లకుపైగా కార్మికుల సొమ్మును ప్రభుత్వ ఖజానాకు మళ్ళించుకుని భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. ఈ దర్నాలో ఏఐటీయుసి జిల్లా నాయకులు పీవీ ఆర్. చౌదరి, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, శ్రీను, సుబ్బారావు, ఎస్‌కె బాషా, బాలాజీ బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

